# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ బుధవారం | 30 ఏప్రిల్ 2025 | ■ 12 పేజీలు


6



## గంజాయి నిర్మూలనకు పకడ్బందీ చర్యలు

- ఇచ్చోడలో గంజాయి మొక్కలు స్వాధీనం
- విలువ దాదాపు రూ.18 లక్షలు
- నలుగురు నిందితులపై కేసు నమోదు
- ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

12లో

## రేషన్ బియ్యాన్ని విక్రయించిన లబ్ధిదారులకు షాక్



- 1.91క్వింటాళ్ల సన్న బియ్యం విక్రయం
- బియ్యం విక్రయించిన 11మంది తెల్లరేషన్ కార్డులు రద్దు
- కొనుగోలు చేసిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు



# బస్తీమే సవాల్

# కంపు.. కంపు..!

- కంపు కొడుతున్న కుభీర్ మండలంలోని పలు కాలనీలు
- పేరుకున్న చెత్తకుప్పలు..
- పట్టించుకోని పంచాయతీ అధికారులు
- రోగాల బారిన పడుతున్న స్థానిక ప్రజలు
- నిరుపయోగంగా చెత్త సేకరణ వాహనాలు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని యంత్రాంగం
- నిధుల సాకుతో అధికారుల నిర్లక్ష్యం
- మురుగున పడుతున్న పారిశుద్ధ్య నిర్వహణ..

అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాల్సిన పల్లెలు దుర్వాసనతో కంపుకొడుతున్నాయి. ఇరువైపులా చెట్లతో స్వాగతం పలకాల్సిన రోడ్లు... చెత్తకుప్పలతో పలకరిస్తున్నాయి. వ్యర్థాల గుట్టలు దర్శనమిస్తున్నాయి. దోమలు, పందులు వీధుల్లో స్వైర విహారంతో రోగాలు పలకరిస్తున్నాయి. ముథోల్ నియోజకవర్గంలోని మేజర్ గ్రామ పంచాయతీ కుభీర్ మండలంలో ఎక్కడ చూసినా ఇవే దృశ్యాలు కనిపిస్తున్నాయి. నీటి కష్టాలు ఎన్ని ఉన్నా వీధుల్లో నిలిచే మురికి కుంటలకు మాత్రం కొదవుండట్లేదు. వేసవి కాలంలోనూ దోమలకు నిలయంగా మారాయి. అధికారుల పట్టింపులేని తనంతో ఈ పరిస్థితి ఇంకా అధ్వానంగా మారింది. నిధుల లేమి సాకుతో డ్రైనేజీల నిర్వహణ మురుగున పడిపోతోంది. చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు మురికి కాల్వల్లో నిండి దుర్గంధం వెదజల్లుతున్నాయి. ఇక్కడే... దోమలు, పందులు స్వైరవిహారం చేస్తూ జనాలకు రోగాలను అంటిస్తున్నాయి.

-కుభీర్, ప్రభాత సమాచారం

7లో

## పార్టీ బలోపేతానికి.. సమష్టిగా కృషి చేయాలి

- పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణను ఓర్వలేక బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు సోషల్ మీడియా ద్వారా విషప్రచారం చేస్తున్నాయి..
- నిర్మల్ జిల్లా నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పీసీసీ అబ్జర్వర్లు చంద్రశేఖర్ గౌడ్, అవేజ్

12



కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యమని పీసీసీ అబ్జర్వర్లు, చంద్రశేఖర్ గౌడ్, అవేజ్ పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో మంగళవారం పార్టీ జిల్లా విస్తతస్థాయి సమావేశం డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి పహల్గాం మృతులకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కష్ట కాలంలో పార్టీ వెన్నంటి ఉన్న నాయకులు, కార్య కర్తలకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణను ఓర్వలేక బీజేపీ, బీఆర్ఎస్‌లు విషప్రచారం చేస్తున్నాయన్నారు.

## వడ్డీ వ్యాపారుల ఇళ్లపై దాడులు

- రూ.11లక్షల నగదు, డాక్యుమెంట్లు సీజ్
- పది మందిపై ఎఫ్ఐఆర్ నమోదు
- 8మంది ఎస్సైలు, 50 మందితో సోదాలు



12



## కలం కదిలింది.. తాగునీరు అందింది

### 'ప్రభాత సమాచారం' కథనానికి స్పందన

కొద్ది నెలలుగా తాగునీటి కోసం ఇక్కట్లు పడిన కుభీర్ మండలంలోని పలు గ్రామాల ప్రజలు రోడ్డెక్కారు.. అధికారుల్లో కదిలిక లేకపోవడంతో గ్రామ సచివాలయాన్ని ముట్టడించారు. ధర్నా చేశారు.. తమకు తాగునీరు ఇవ్వాలని నిరసనలు, ఆందోళ నలు, రోడ్డుపై బైఠాయింపులు చేపట్టారు.. దీనిపై 'ప్రభాత సమాచారం'లో ప్రచురిత మైన కథకానికి ఎట్టకేలకు స్పందించిన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాగునీటి సరఫరాకు వెంటనే చర్యలు ప్రారంభించారు.

## తేలనున్న 'బోగస్' వ్యవహారం

### విచారణ వేగిరం చేసిన పోలీసులు

- నకిలీ ధ్రువీకరణ పత్రాల వ్యవహారంలో మరో 9మందిపై ఫిర్యాదు..
- ఇస్లాంనగర్‌లోని ఓ మీ-సేవా కేంద్రంలో ధ్రువీకరణ పత్రాల మార్ఫింగ్
- కొంత మంది అధికారులపై అనుమానాలు ■ మరో తొమ్మిది మందిపై ఫిర్యాదు
- నకిలీ ధ్రువీకరణ పత్రాల కేసులో తవ్వినకొద్దీ వెలుగు చూస్తున్న అక్రమాలు

Fake Certificates Scam For Army Jobs

నకిలీ నివాస ధ్రువీకరణ పత్రాల ద్వారా ఆర్మీలో కొలువులు సాధించిన కేసులో తవ్విన కొద్దీ అక్రమాలు బయటకు వస్తున్నాయి. ఇతర రాష్ట్రాలకు చెందిన పలువురు ఆదిలాబాద్ జిల్లాలోని ఇచ్చోడ, ఇంద్రవెల్లి మండలాల్లో నివాసం ఉంటున్నట్లు నకిలీ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి ఆర్మీ ఉద్యోగాలు సాధించిన విషయంపై మంగళవారం 'ప్రభాత సమాచారం' దినపత్రికలో ప్రచురితమైన కథనంతో పోలీసు, రెవెన్యూ యంత్రాగం విచారణకు రంగంలోకి దిగింది. గతంలో ఇచ్చోడ డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేసిన జాదవ్ రామారావు తన డిజిటిల్ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఇస్లాంనగర్ గ్రామ నివాసి ధ్రువీకరణ పత్రాలు మార్ఫింగ్ చేసినట్లు తెలుస్తోంది.




నకిలీ ధ్రువీకరణ పత్రాలపై 'ప్రభాత సమాచారం'లో ప్రచురితమైన కథనం



5

# సనాతన ధర్మం విలసిల్లాలి!

## గణేశశర్మకు శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి, హరీశ్‌రావు

**ముథోల్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
తమిళనాడులోని ప్రసిద్ధ కంచి కామకోటి పీఠం 71వ పీఠాధిపతిగా ఋుగ్వేద పండితుడు దుడ్డు సత్య వెంకట సూర్య సుబ్రహ్మణ్య గణేశ శర్మ ఎంపికైన విషయం తెలిసిందే. ప్రస్తుత పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి ఎంపిక చేశారు. ఈ నెల 30న అక్షయ తృతీయ సందర్భంగా ఆయనకు కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు విజయేంద్ర సరస్వతి శంకరాచార్యులు సన్యాస దీక్ష ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు సహ పలువురు ప్రముఖులు గణేశ శర్మకు శుభాకాంక్షలు తెలిపారు. గణేశ శర్మ ఋుగ్వేద పండితులుగా బాసరలోని జ్ఞాన సరస్వతి దేవికి, తెలంగాణ ప్రాంతానికి ఎలలేని ధార్మిక సేవ చేశారని సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఋుగ్వేదంలోనే కాకుండా యజుర్వేదం, సామవేదం, షడంగాలు, దశోపనిషత్తుల్లో జగద్గురు పూజ్య శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామి వారి కృపతో అపారమైన జ్ఞానార్జన చేశారని గుర్తుచేశారు. సనాతన ధర్మ గురుపరంపరకు, భక్తి తత్వానికి, జ్ఞాన మార్గానికి బాటలు వేసే ఈ వేడుక తెలంగాణ ప్రజలందరికీ మధుర జ్ఞాపకం కాబోతోందన్నారు. మంగళకరమైన అక్షయ తృతీయ రోజున జరగనున్న ఈ అభిషేక వేడుక సందర్భంగా కంచి కామకోటి పీఠానికి తెలంగాణ ప్రజల తరపున సీఎం ప్రణామాలు తెలియజేశారు. ఈ గురుపరంపర ధర్మాన్ని, జ్ఞానాన్ని, శాంతిని మానవాళికి ఎల్లప్పుడూ అందించాలని సందేశంలో ఆకాంక్షించారు. అలాగే మాజీ మంత్రి హరీశ్‌రావు ఒక సందేశం విడుదల చేశారు. వేదవిదులు, ఉపనిషత్ జ్ఞాన నిధులు దుడ్డు సూర్య సుబ్రహ్మణ్య శర్మ స్వామి వారు కంచి కామకోటి పీఠ ఆచార్యులుగా అభిషిక్తులవుతున్న శుభవేళ సాదర ప్రణామాలు అని తెలిపారు. పరమాచార్య చంద్రశేఖర సరస్వతి, జయేంద్ర సరస్వతుల పరంపరలో 71వ ఆచార్యులుగా విశేష బాధ్యతలు స్వీకరిస్తున్న స్వామి వారి మార్గదర్శకత్వంలో సనాతన ధర్మం విలసిల్లాలని ఆకాంక్షించారు.






## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**బెల్లంపల్లి, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని బీజేపీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్, మున్సిపల్, ఆర్డీవో కార్యాలయాల ముందు బీజేపీ శ్రేణులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు బీజేపీ నాయకులు మాట్లాడారు. బెల్లంపల్లి పట్టణంలో 34 వార్డులలో అర్హులైన నిరుపేద కుటుంబాలు ఉన్నాయన్నారు. ఈ ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో మాజీ కౌన్సిలర్ల పేర్లు, కాంగ్రెస్ నాయకుల పేర్లు ఉండడం శోచనీయమన్నారు. ప్రజల పక్షాన ఉండి అర్హులైన నిరుపేదలకు ఇల్లు ఇప్పించాల్సింది పోయి వారే నిరుపేదలుగా మారి మొదటి వరుసలో ఉంటున్నారనీ విమర్శించారు. అంతేకాకుండా వారికి సంబందించిన చుట్టాలు బంధువులకి, పిఏలకి కూడా ఇల్లు మంజూరు అవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఇలా అనర్హులు ఎవరు ఉన్న వాళ్ల పేర్లు తొలగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వార్డుల వారీగా సమగ్రంగా సర్వే నిర్వహించి అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు. అనంతరం అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ, జిల్లా కార్యదర్శి కోయల్కర్ గోవర్ధన్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడి రమేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్, అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్, సీనియర్ నాయకులు జీడుల రాములు ఏల్పుల రాజయ్య, ఎస్సీ మోర్చా కార్యదర్శిలు కోడి సురేష్ కల్లెపల్లి నవీన్, ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ముడిమడుగుల శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు ఉప్పులేటి స్రవంతి, పట్టణ కార్యదర్శి సుమలత, అరవింద్, శ్రీనివాస్, లావణ్య, గౌస్‌బాబా పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల తిట్లపురాణం.. ఆడియో వైరల్

**ముథోల్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా భైంసా పట్టణానికి చెందిన బీజేపీ జిల్లా ఉప అధ్యక్షులు తాలోడ్ శ్రీనివాస్ బీజేపీ భైంసా మండల అధ్యక్షురాలు సీరం సుష్మ రెడ్డి ఫోన్ సంభాషణలో ఒకరినొకరు తిట్టుకున్న ఫోన్ రికార్డింగ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. పార్టీలో ప్రాధాన్యతపై ఒకరిపై ఒకరు డి అంటే డి గా ఫోన్‌లో కుమ్ములాడుకున్నారు. ఉపాధ్యక్షుడిని చెప్పుతో కొడతానని మండల అధ్యక్షురాలు ఫైర్ అవుతూ ఆడియో అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. వీరిద్దరూ గొడవపడే ఆడియోను సోషల్ మీడియా వేదికగా విన్న ప్రజలు ఇద్దరి మధ్య అసలు ఏమైంది..! బీజేపీలో ఏం జరుగుతుంది..! అంటూ చర్చించుకుంటున్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు పై మండల అధ్యక్షురాలు గల్లపట్టి చెప్పుతో కొడతానని అనే మాటల యుద్ధం విన్న ప్రజలు ఇద్దరిలో అసలు తప్పే ఎవరిది..! తప్పిదం ఎక్కడ ఎక్కడ జరుగుతుందని ఇది విన్న ప్రజలు గుసగులాడుకుంటున్నారు.



## భూ వివాదాల పరిష్కారానికి భూభారతి దోహదం

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**కుంటాల, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. కుంటాల మండలంలోని అందకూరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంపై అధికారులు రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ చట్టం ద్వారా ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాల క్రమబద్ధీకరణకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ వివరించారు. ధరణి వల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందుల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. మే 01నుండి అన్ని రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ అధికారులు హాజరై రైతు సదస్సులు నిర్వహిస్తారని, రైతులు తమ భూ సమస్యలపై అర్జీలు సమర్పించవచ్చన్నారు. భూభారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు అవకాశం కూడా ఉందని తెలిపారు. తహసీల్దార్, ఆర్డీవోలు విచారణ జరిపి మ్యుటేషన్, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తారని, ఏవైనా అభ్యంతరాలుంటే రైతులు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని చెప్పారు. దీనికోసం రెండంచెల అప్పీల్ వ్యవస్థను ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా అందిస్తామని చెప్పారు. ప్రతి భూమికి ఆధార్ తరహాలో భూధార్ నెంబర్ కేటాయించి, స్పష్టమైన హద్దులు, భూ పటాలతో కూడిన పట్టా పాస్‌బుక్కులు జారీ చేస్తామని తెలిపారు. భూ హక్కుల రికార్డులు పారదర్శకంగా ఉంటాయని తెలిపారు. ధరణి అమలుతో గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణలో వచ్చిన అంతరాన్ని భూభారతి పూడ్చిపెట్టిందని, ఇకపై ప్రతిసారి మ్యుటేషన్ జరిగినపుడే గ్రామ లెక్కల్లో మార్పులు ఆన్‌లైన్‌లో నమోదు కానున్నాయని వివరించారు. అనంతరం సదస్సులో పాల్గొన్న ప్రజలు తమ వివిధ భూ సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. తహసిల్దార్ పరిధిలో పరిష్కారం సాధ్యమైన సమస్యలను అక్కడికక్కడే విచారించి పరిష్కరించేందుకు అధికారులను ఆదేశించారు. ఇతర సమస్యలను భూభారతి చట్టం ప్రకారం పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసిల్దార్ కమల్, ఎంపీడీవో లింబాద్రి, అధికారులు పాల్గొన్నారు.



## వడ్డీ వ్యాపారుల ఇళ్లలో.. పోలీసుల సోదాలు

- జిల్లా కేంద్రంలో ఏఎస్‌పి చిత్తరంజన్ ఆధ్వర్యంలో పోలీసుల తనిఖీలు...
- డాక్యుమెంట్లు సీజ్
- 15 బృందాలతో సోదాలు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
అనుమతులు లేకుండా చిట్టి నడుపుతున్న, వడ్డీ వ్యాపారుల ఇండ్లలో మంగళవారం ఏఎస్పి చిత్తరంజన్ ఆధ్వర్యంలో మూకుమ్మడి దాడులు చేపట్టారు. దీంతో జిల్లా కేంద్రంలో కలకలం రేగింది. పోలీసులు ఆకస్మికంగా దాడులు చేపట్టడంతో వ్యాపారుల్లో గుబులు మొదలైంది. 15 బృందాలు ఒకసారిగా వ్యాపారుల నివాసాలలో సౌధాలు చేపట్టారు. వడ్డీ వ్యాపారం, చిట్టి నిర్వాణపై ఆరా తీశారు. నిబంధనలకు విరుద్ధంగా చిట్టీ వ్యాపారం, వడ్డీ తిప్పుతున్న వారిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. పోలీసులు ముకుమ్మడి దాడులు చేపట్టడం చర్చనీయాంశమైంది. తనిఖీలు చేపట్టిన పోలీసులు వ్యాపారుల వద్ద నుండి చెక్ బుక్, నగదు, లావాదేవీల రిజిస్టర్ లను స్వాధీన పరుచుకుని దర్యాప్తు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా చిట్టీలు నడిపిన వడ్డీ వ్యాపారం చేసిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఏఎస్పి చిత్తరంజన్ తెలిపారు.

## చలివేంద్రం ప్రారంభం

**జన్నారం, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
అధిక ఎండల దృశ్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జన్నారం మండల ప్రభుత్వ వైద్యశాల హెల్త్ సూపర్‌వైజర్ రాంబాబు అన్నారు. మంగళవారం మధ్యాహ్నం జన్నారం మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ లో, చలివేంద్ర ప్రారంభించి, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న దృశ్య ప్రజలు వాటి నుంచి కాపాడుకోవడానికి శీతల పానీయాలు అధికంగా సేవించాలన్నారు. బయటకు వెళ్ళినప్పుడు టోపీ ధరించాలన్నారు. హెడ్ పోసన్నా ఉన్నారు.




## కార్మిక వ్యతిరేక కోడ్‌లను రద్దు చేయాలి

**ఖానాపూర్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
దేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఫాసిస్ట్ విధానం నశించాలని, దానిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, ఐఎఫ్టియు నిర్మల్ జిల్లా అధ్యక్షులు సునారికాడి రాజేష్ అన్నారు. మంగళవారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం సత్తెనపల్లి గ్రామ బీడీ పరిశ్రమ ప్రధాన కేంద్రంలో మేడే పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ ఆధిపతులు అంబానీ, ఆదానిలకు ప్రజా సంపద కట్టబెట్టేందుకు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మిక వర్గానికి మరణ శాసనం విధించారని, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అన్యాయాన్ని ప్రశ్నిస్తే కార్మికులను నిర్బంధిస్తుందని, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి వేయడం మానుకోవాలని, సుప్రీంకోర్టు 2016 అక్టోబర్ 26 తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కనీస వేతనం నెలకు 26000, అసంఘటిత రంగ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ పెన్షన్, బీడీ కార్మికులందరికీ ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని, బీడీ పరిశ్రమపై జీఎస్టీ రద్దు చేయాలని, పలు డిమాండ్లు చేశారు. ఈ కార్యక్రమంలో బీడీ ప్యాకర్స్ యూనియన్ అధ్యక్షులు సాట్ల భోజన్న, కార్యదర్శి రామ్మోహన్, కోశాధికారి పంబాల రాజేశ్వర్, దాసరి పెద్దన్న, ఆత్రం భీమ్రావు, శ్రీనివాస్, మడికే శేఖర్ తదితరులు ఉన్నారు.






## భూ భారతి చట్టం అమలుతో
# భూ సమస్యలకు స్వస్తి

■ పెండింగ్‌లో ఉన్న సాదా బైనమాల క్రమబద్ధీకరణ ■ నూతన చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది ■ భూభారతిపై అవగాహన అవసరం ■ అవగాహన సదస్సులో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**కుభీర్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి చట్టం అమలుతో సాదా బైనామా ప్రక్రియ తిరిగి అమలులోకి రానుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం కుభీర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నో ఏండ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న భూసమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నూతన భూభారతి (ఆర్వోఆర్ చట్టం-2025)ను రూపొందించిందన్నారు. ఈ చట్టం అమలుతో ధరణి చట్టం అమలుకు పూర్వం వినియోగంలో ఉన్న సాధాబైనమా ప్రక్రియ వినియోగంలోకి రానుందని, దీంతో ఎన్నో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ధరణి చట్టంతో భూసమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ, కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చిందన్నారు. ఈ భూభారతి చట్టం అమలుతో దాదాపు అన్ని భూ సమస్యలకు తహసిల్దార్ స్థాయిలోనే పరిష్కారం లభిస్తుందన్నారు. నూతన చట్టం ప్రకారం ప్రజలు భూ సమస్యలకు దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత అధికారులు ఖచితంగా నిర్ణిత గడువులోగా ఆ దరఖాస్తులను పరిశీలించి, పరిష్కరించడం జరుగుతుందన్నారు. భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తు చేసుకోవడానికి గతంలో పోర్టల్లో 33 మాడ్యూళ్లు ఉండేవి. అయితే భూ భారతిలో ఈ విధానాన్ని సులభతరం చేశారని, మాడ్యూళ్ల సంఖ్యను 33 నుంచి 6 కు కుదించారన్నారు. ఈ నూతన చట్టం ప్రకారం మ్యుటేషన్‌కు మ్యాప్ తప్పనిసరిగా ఉంటుందని, వారసత్వ భూముల విషయంలో తప్పులు జరగకుండా చర్యలు, క్షేత్ర స్థాయి విచారణ తర్వాతే ప్రక్రియ ముందుకు సాగుతుందని, నిర్ణీత కాలంలో విచారణ చేసిన తర్వాతనే పాస్ పుస్తకాలు జారీ అవుతాయన్నారు. త్వరలోనే గ్రామ రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి ప్రజలు తమ భూ సమస్యల దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సదస్సుకు హాజరైన ప్రజలు, రైతుల భూ సమస్యలు విని, పరిష్కారానికి అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. ఈ అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, మండల ప్రత్యేక అధికారి శంకర్, తహసిల్దార్ శివరాజ్, ఎంపీడీవో నవనీత్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## రౌడీ షీటర్ షేక్ ఇర్ఫాన్ అరెస్ట్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
గంజాయి సేవించినందుకు ఆదిలాబాద్ పట్టణానికి చెందిన రౌడీషీటర్ షేక్ ఇర్ఫాన్ వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేసినట్లు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు రౌడీషీటర్లు, ఆకతాయిలు పబ్లిక్ ప్లేస్‌లో, రోడ్లపై సిగరెట్ తాగుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ, మద్యం సేవిస్తూ సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎగ్జిబిషన్ వ్యాపారి వద్ద బెదిరించిన నిందితుడు మోసిన్ అరెస్ట్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. పట్టణంలో గత రాత్రి రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అరెస్టు వారిలో మొదటి కేసులో షేక్ ఇర్ఫాన్ మన్నాన్ అనే రౌడీ షీటర్ సిగరెట్ తాగుతూ, రాష్ డ్రైవింగ్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు అతనిని పోలీస్ స్టేషన్‌కు తీసుకురాగా, అనుమానంతో అతనిపై గంజాయి టెస్ట్ చేయగా, గంజాయి సేవించి ఉన్నట్లు నిర్ధారణ కావడంతో అతనిపై గంజాయి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రెండవ కేసులో ఎగ్జిబిషన్ గ్రౌండ్ వద్ద ఎగ్జిబిషన్ వ్యాపారితో సయ్యద్ మోసిన్ అనే వ్యక్తి డబ్బులు కావాలంటు బెదిరించడంతో అతనిపై కేసు నమోదుతో పాటు అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగిందన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

**బెల్లంపల్లి, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
మే 20న దేశవ్యాప్త బందును కార్మిక వర్గం విజయవంతం చేయాలని బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కొంకుల రాజేష్ కోరారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కాంట అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం సమ్మె ప్రచార సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ తీసుకున్నటువంటి కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చడాన్నీ దేశంలోని ఏఐటీయూసీ అన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తూ మే 20న దేశవ్యాప్త బందుకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. మే 20న మన బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ మంచిర్యాల జిల్లా కార్మిక వర్గం అధిక సంఖ్యలో సమ్మెలో పాల్గొలన్నారు. సమ్మెను విజయవంతం చేసి కార్మికుల పట్ల కటువుగా వ్యవహరించేటువంటి నరేంద్ర మోడీకి బుద్ధి చెప్పాలన్నారు. మే ఒకటో తారీఖున మే డే ను కార్మిక వర్గం అంతా ఒక పండుగ వాతావరణంలో జరుపుకొని అమరవీరులకు నివాళులర్పించి కొట్లాడి సాధించుకున్న హక్కులను చట్టాలను కాలరాసే ప్రక్రియకు చరమగీతం పాడే విధంగా బందును విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆవునూరి రాజు, ఉపాధ్యక్షులు లింగపల్లి లింగన్న, చిప్పకుర్తి బాపు, పట్టణ కార్యవర్గ సభ్యులు కలగూర శంకర్, దేవునూరి కిషన్, నాయకులు రాజు ,శ్రీను, అజయ్, తదితరులు పాల్గొన్నారు.




## అంబలి పంపిణీని ప్రారంభించిన డీసీసీ అధ్యక్షురాలు

**మంచిర్యాల, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని నక్షత్ర ఇంజనీరింగ్ షాపు ముందు ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ చంద్రశేఖర్, చిట్ల సత్యనారాయణ, తూముల నరేష్, పూదరి తిరుపతి, రామగిరి బాణేష్, గుండా సుధాకర్, మాదంశెట్టి సత్యనారాయణ, రజిత, దొంతుల ముఖేష్, ముక్త శ్రీనివాస్, కొత్త జయప్రకాష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.






## పాఠ్య పుస్తకాలు
# సిద్ధంగా ఉంచాలి

■ జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య

**మందమర్రి, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
2025-26 నూతన విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి మండలంలోని విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు సిద్ధంగా ఉంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య అన్నారు. మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించి ఆన్ లైన్‌లో విద్యార్థుల వివరాల నమోదును పరిశీలించారు. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పాఠశాలలో పుస్తకాలు, ఏకరూప దుస్తులను విద్యార్థులను అందించేందుకు సిద్ధంగా ఉంచాలని మండల విద్యాధికారికి సూచించారు. అనంతరం విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల తయారు కేంద్రాన్ని ఆయన పరిశీలించి దుస్తులను నాణ్యతతో కూడిన దుస్తులను కొలతల ప్రకారం విద్యార్థులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి చౌదరి, మండల విద్యాధికారి రత్తమూర్తి, ఎంఆర్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి

**జైపూర్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
జాతీయ క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా ఓల్డ్ ఏజ్ హోమ్స్, భవన కార్మికులు, టీబీ వ్యాధిగ్రస్తులకు ఇంటిలోనే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అంబులెన్స్ ద్వారా వైద్యం అందిస్తామని మంగళవారం మంచిర్యాల జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్ తెలిపారు. జైపూర్ ఆసుపత్రి వద్ద అంబులెన్స్ సేవలను ఆయన ప్రారంభించారు. జిల్లాలో 998 మంది టీబీ వ్యాధిగ్రస్తులు వైద్యం పొందుతున్నారని తెలిపారు.



## భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం

**సోన్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ అమలు పరిచిన నూతన భూ భారతి చట్టం (ఆర్ఓఆర్ చట్టం -2025) తో ప్రజల భూ సమస్యలకు మండల స్థాయిలోనే పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం సోన్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన భూ భారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. గతంలో భూ సమస్యలకు కలెక్టర్ కు దరఖాస్తులు చేయడం, లేదా సివిల్ కోర్టులను ఆశ్రయించడం జరిగేదని, ఫలితంగా ఏండ్ల తరబడి భూ సమస్యలకు పరిష్కారం లభించేది కాదు అని తెలిపారు. ప్రభుత్వం ప్రజల భూ సమస్యలను దూరం చేయాలన్న ఉద్దేశ్యంతో ఎందరో అనుభవజ్ఞులైన రెవెన్యూ అధికారులు, భూ చట్టాల నిపుణులు, న్యాయ నిపుణులు రాష్ట్రంలోని ప్రజల భూ సమస్యలను పరిశీలించి, సమగ్ర భూభారతి చట్టాన్ని రూపొందించారని తెలిపారు. ఈ భూభారతి చట్టాన్ని అనుసరించి భూముల రిజిస్ట్రేషన్ విషయాలలో ప్రజలకు అనుమానాలు ఉంటే తహసిల్దార్ నుంచి ఆర్డిఓ, కలెక్టర్, ట్రిబ్యునల్ స్థాయిలలో అప్పీలు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. పట్టా పాస్ పుస్తకాలలో భూముల వివరాలు మ్యాపుల రూపంలో పొందుపరచడం, భూ కమతాలకు భూధార్ కార్డులను రూపొందించడంతో భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తకుండా ఉంటుంది అని తెలిపారు. మే 01 నుండి రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ అధికారుల నియామకంతో భూ సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందన్నారు. ఈ అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మండల ప్రత్యేక అధికారి గోవింద్, తహసిల్దార్ మల్లేష్, ఎంపీడీవో సురేష్, ఎంపీఓ కలీం, మండల వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, రైతులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






## నేడు మహాత్మా బసవేశ్వర్ జయంతి వేడుకలు

**నిర్మల్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని అన్ని మండలాల్లో బుధవారం విశ్వ గురువు మహాత్మా బసవేశ్వర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్టు వీరశైవ లింగాయత్ జిల్లా కమిటీ సభ్యులు మారుతి పటేల్ సాయి పటేల్ కామన్ అప్పటేలు తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలను నిర్వహించాలని ఆదేశించిన నేపథ్యంలో ప్రతి మున్సిపాలిటీలో మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయంలో బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని అన్ని వర్గాల ప్రజలను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు.

**కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా జయంతి..**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 10:30 నిమిషాలకు అధికారికంగా నిర్వహించే వేడుకలకు జిల్లా కలెక్టర్ తో పాటు అడిషనల్ కలెక్టర్ లింగాయత్ సమాజ్ సభ్యులు వివిధ కుల సంఘాల నేతలు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## నకిలీ విలేకరులపై చర్యలు తీసుకోవాలి



**బెల్లంపల్లి, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో చలామణి అవుతున్న నకిలీ విలేకరులపై సీపీ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ భాస్కర్‌లకు బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఫిర్యాదు చేశారు. రామగుండం పోలీస్ కమిషనర్, మంచిర్యాల డీసీపీలకు బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు కలిసి విలేకరుల దృశ్చర్యలపై వివరించారు. బెల్లంపల్లి పట్టణంలో రిజిస్టర్ ప్రెస్ క్లబ్ ఉండగా, మరో ప్రెస్‌క్లబ్‌ను చెలామణి చేస్తూ కొందరు వ్యక్తులు అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారని పిర్యాదులో పేర్కొన్నారు. వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు స్పందించిన సీపీ, డీసీపీలు నకిలీ విలేకరులపై విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విలేకరుల పేరుతో ఎవరైనా అక్రమ వసూళ్ల కు పాల్పడితే వారిని గుర్తించి ప్రజలు పోలీసులకు ఫిర్యాదు చేయాలని అటువంటి వారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

## ఉరి వేసుకుని ఆత్మహత్య

**జైపూర్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

హత్య కేసు నమోదుతో భయపడిన మంథని మండలానికి చెందిన పందుగ మొగిలి(45) ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై స్వామి మంగళవారం తెలిపారు. ఈనెల 25న లక్ష్మీపూర్ గ్రామ శివారులో జైపూర్ మండలంలోని ఓ వివాహిత హత్యకు గురైంది. దీంతో మొగిలిపై మంథని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసుల కేసుకు భయపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని రైతుల ధర్నా



**దస్తూరాబాద్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

దస్తూరాబాద్ మండలంలోని పెరకపల్లె గ్రామంలో రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని రైతులు ప్రధాన రహదారిపై ధర్నా చేశారు. దాదాపు 3 గంటలకుపైగా రోడ్డు పై బైఠాయించి రైతులను ఆదుకోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. గ్రామంలోని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో 41 కిలోల 300 గ్రాముల ధాన్యం తూకం వేస్తున్నారు. రైస్ మిల్లులకు వెళ్లాక ధాన్యం దించుకోవడం లేదని, 43 కిలోల చొప్పున దించుకొంటాం, లేక పోతే దించుకోమని అని రైస్ మిల్ యజమానులు అంటున్నారు అని ఆరోపించారు. అదనంగా రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారు అని వాపోయారు. ప్రతి సంవత్సరం ఒక సంచి 41 కిలోలు మాత్రమే తూకం వేయాలని కానీ అదనంగా ఒక కిలో తూకం వేసి రైస్ మిల్లులకు పంపిస్తున్నాం అని తెలిపారు. ఒక క్వింటాలుకు 7 కిలోల వడ్లు అదనంగా నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. ఒక లారీలో 800 బస్తాలకు 40 క్వింటాల నష్టం జరుగా, దాదాపు 90 వేల రూపాయలు దోపిడీ చేస్తున్నారు అని ఆరోపించారు. అధికారులు వెంటనే రైస్ మిల్లర్ల యజమానులపై చర్యలు తీసుకొని, రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ, పోలీసులు శాఖ అధికారులు అక్కడికి చేరుకున్నారు. ఈ విషయాన్ని ఉన్నత అధికారులకు నివేదిస్తామని సర్ది చెప్పి ధర్నాను విరమింపజేశారు. కార్యక్రమంలో డిటి యాదవ రావు, ఎస్ఐ కృష్ణారెడ్డి, రెవెన్యూ సిబ్బంది సంతోష్, రచన, రైతులున్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు



**జన్నారం, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

రైతులు దళారులను మోసపోవద్దని జన్నారం మండల మార్కెట్ కమిటీ ఛైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, తహశీల్దార్ రాజమనోహర్ రెడ్డి సూచించారు. సోమవారం కిష్టాపూర్, పోన్కల్ గ్రామాల్లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతుల సంక్షేమమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని అమ్మాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు తెచ్చే వారి ధాన్యాన్ని తాలూ తప్పులు లేకుండా తీసుకురావాలన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంట వెంటనే గోదాములకు తరలిస్తామన్నారు రైతులు సహకరించాలని కోరారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ డ్రైవర్

**నిర్మల్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

ప్రతిరోజు నిర్మల్ నుండి ఆంధ్రప్రదేశ్‌లోని అమలాపురానికి లహరి నాన్ ఏసీ బస్సు వెళ్తుంది. హైదరాబాద్‌లో బస్సు ఎక్కి అమలాపురంలో బాపూజీ అనే టేక్ మహేంద్ర కంపెనీలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేసే ప్రయాణికుడు 80 వేల రూపాయల కంపెనీ ల్యాప్ టాప్ మరిచిపోయి బస్సు దిగిపోయాడు. అమలాపురంలో బస్సు ఆపిన డ్రైవర్లు ఎమ్. ఎన్. మూర్తి, ఆదినారాయణ ల్యాప్ టాప్ ను గమనించి బ్యాగ్ విప్పారు, దానిలో అతని ఐడి కార్డుపై ఉన్న ఫోన్ నంబరుకు ఫోన్ చేసి బాపూజిని పిలిపించి ల్యాప్ టాప్ బ్యాగ్ అప్పగించడం జరిగింది. ల్యాప్ టాప్ పోతేనా ఉద్యోగమే పోయి ఉండేదని డ్రైవర్లకు కృతజ్ఞతలు తెలిపాడు. నిజాయితీ చాటుకున్న మూర్తి, ఆదినారాయణను డిపో మేనేజర్ పండరి అభినందించారు.





## రైతు హక్కుల కోసం.. భరోసా భూభారతి

**- ఆర్థిక భరోసా ధాన్యం కొనుగోలు...**

**- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్**

**మంచిర్యాల, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం రైతు హక్కుల భరోసా అయితే వరి ధాన్యం కొనుగోలు ఆర్థిక భరోసా అని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. మంగళవారం ఆయన రైతులతో మాట్లాడుతూ.. జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కోసం 332 కొనుగోలు కేంద్రాలు కేటాయించగా ఇప్పటి వరకు121 కేంద్రాల ద్వారా 21,143 టన్నుల ధాన్యం 2,395 రైతుల వద్ద నుంచి కొనుగోలు చేశామన్నారు. హిందువుగాను రైతుల అకౌంట్లలో 5.73 కోట్ల రూపాయలు చెల్లింపులు చేశామని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న ప్యాడి క్లీనర్లు, తేమ పరికరాలు, హస్క్ రిమూవర్లు తదితర పరికరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నీట్ పకడ్బందీ ఏర్పాట్లు

**మంచిర్యాల, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో మే 4న నిర్వహించే నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ కుమారీపక్ తెలిపారు. మంగళవారం జిల్లా పరిషత్ బాలుర పాఠశాల నీట్ కేంద్రాన్ని డీసీపీ భాస్కర్, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. పరీక్ష కోసం కంట్రోల్రూం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేసవి దృష్ట్యా తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. పరీక్ష కో-ఆర్డినేటర్ ప్రసాద్ పాల్గొన్నారు.

## రూ.20 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత



**లక్షెట్టిపేట, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లో రూ.20 లక్షల ప్రమాద బీమా చెక్కును మంగళవారం ఏజీఎం రితీష్ బాధిత కుటుంబానికి అందించారు. ఏజీఎం రితీష్ తెలిపిన వివరాల ప్రకారం... గత మూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దండేపల్లి మండలం రాజంపేట గ్రామానికి చెందిన ఎంబడి సాయికుమార్ అనే వ్యక్తి లక్షెట్టిపేట ఎస్బిఐ బ్రాంచ్‌లో ఖాతాదారుడు, తన ఖాతాలో 1,000/-రూ. ప్రమాధ భీమా కలిగి ఉన్నందుకు గాను ఎస్బిఐ ఇన్సూరెన్స్ 20 లక్షల ప్రమాద భీమా చెక్కును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లక్షెట్టిపేట బ్రాంచ్ ఏజీఎం రితీష్ చేతుల మీదుగా మంగళవారం మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్బిఐ రీజినల్ మేనేజర్ నితీష్ కుమార్, బ్యాంక్ మేనేజర్ ఆనంద్ హక్ లు మాట్లాడుతూ... ఖాతాదారులు ప్రతి ఒక్కరూ ఇలాంటి ప్రమాద భీమాలను కలిగి ఉండటం వలన కుటుంబానికి ఎంతో భరోసాను కల్పించిన వారు అవుతారాన్నారు. 1000/- రూ. లకే 20 లక్షల ప్రమాధ భీమా కాబట్టి కుటుంబంలో ప్రతి ఒక్కరూ కలిగి ఉండటం శ్రేయస్కరం అని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ అనిల్ కుమార్, బ్యాంకు సిబ్బంది శివకృష్ణ సత్యనారాయణ యాసిన్, ఖాతాదారులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా అధికారుల నివాస గృహాల కేటాయింపు

**మందమర్రి, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

సింగరేణి అధికారుల (సూపర్వైజర్స్) నివాస గృహాల కేటాయింపునకు చేపట్టిన కౌన్సిలింగ్ ప్రక్రియ పారదర్శకంగా జరిగింది. మంగళవారం ఏరియాలోని సిఈఆర్ క్లబ్ లో నిర్వహించిన కౌన్సిలింగ్‌లో సీనియార్టీ ప్రకారం గృహాలు కేటాయించడం జరిగిందని పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యామ్ సుందర్ తెలిపారు. సింగరేణి సంస్థలో ఉద్యోగాలు చేస్తున్న ఏరియాలోని సూపర్వైజర్స్‌కు కేటాయించబడిన క్వార్టర్లను ఎంపిక చేసుకోవడానికి అందుబాటులో ఉన్న క్వార్టర్ల ఆధారంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ కు ఏరియాకు 20 క్వాటర్స్ ప్రకటించగా, 10 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, సీనియార్టీ ప్రకారం 8 మంది సూపర్వైజర్ ఉద్యోగులకు క్వార్టర్స్ కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, డివైపిఎం మైత్రేయ బంధు, మేనేజ్మెంట్ ట్రైనీ ఐఈడి శ్యామ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





నకిలీ ధ్రువీకరణ పత్రాలపై 'ప్రభాత సమాచారం'లో ప్రచురితమైన కథనం

# తేలనున్న 'బోగస్' వ్యవహారం

- నకిలీ ధ్రువీకరణ పత్రాల వ్యవహారంలో మరో 9మందిపై ఫిర్యాదు..
- 'మీసేవ కేంద్రంలో ధ్రువీకరణ పత్రాల మార్ఫింగ్
- కొంత మంది అధికారులపై తీరుపై అనుమానాలు
- నకిలీ పత్రాల కేసులో తవ్వినకొద్దీ వెలుగు చూస్తున్న అక్రమాలు
- విచారణను వేగవంతం చేసిన పోలీసులు

**ఇచ్చోడ, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

నకిలీ నివాస ధ్రువీకరణ పత్రాల ద్వారా ఆర్మీలో కొలువులు సాధించిన కేసులో తవ్విన కొద్దీ అక్రమాలు బయటకు వస్తున్నాయి. ఇతర రాష్ట్రాలకు చెందిన పలువురు ఆదిలాబాద్ జిల్లాలోని ఇచ్చోడ, ఇంద్రవెల్లి మండలాల్లో నివాసం ఉంటున్నట్లు నకిలీ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి బీఎస్ఎఫ్ ఉద్యోగాలు సాధించిన విషయంపై మంగళవారం 'ప్రభాత సమాచారం'లో ప్రచురితమైన కథనంతో పోలీసు, రెవెన్యూ యంత్రాగం విచారణకు రంగంలోకి దిగింది.

**మరో తొమ్మిది మందిపై ఫిర్యాదు...**

గతంలో ఇచ్చోడ డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేసిన జాదవ్ రామారావు తన డిజిటిల్ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఇస్లాంనగర్ గ్రామ నివాస ధ్రువీకరణ పత్రాలు మార్ఫింగ్ చేసిన అంకిత్ పటేల్, బిపిన్ యాదవ్, అతుల్ కుమార్ యాదవ్, ఘన్‌శ్యామ్ తివారి, జైనులొద్దీన్, తివారికుల్దేప్, అభిదాఖాన్, సురాజ్సహని, విశ్వకర్మపై సోమవారం రాత్రి ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

నకిలీ ధ్రువీకరణ పత్రాల ద్వారా ఆర్మీలో ఉద్యోగాలు పొందిన 8 మంది సర్టిఫికెట్లు పరిశీలనలో నకిలీవని గుర్తించిన రెవెన్యూ అధికారులు ఈ విషయంలో గోప్యత పాటించడం పలు అనుమానాలకు తావిస్తోంది. బీఎస్ఎఫ్ ఉద్యోగాలు పొందిన 8 మంది వ్యక్తుల ధ్రువీకరణ పత్రాలు పరిశీలించాలని 2025 మార్చి 8న కమాండెంట్ 53 బెటాలియన్ ఐటీబీపీ ఫోర్స్ మండలం కలికిరి, అన్నమయ్య జిల్లా అధికారులు ఆదిలాబాద్ కలెక్టర్‌ను కోరారు. సంబంధిత పత్రాలు పరిశీలించి పంపించాలని కలెక్టరేట్ అధికారులు ఇచ్చోడ తహసీల్దార్‌ను ఆదేశించారు. వాటిని పరిశీలించిన తహసీల్దార్ నకిలీ పత్రాలుగా గుర్తించారు. దీనిపై పోలీసులకు గానీ జిల్లా అధికారులకు గానీ ఫిర్యాదు చేయకపోవడం చర్చనీయాంశంగా మారింది. అయితే స్థానికంగా ఉండేవారి అండతోనే నివాస ధ్రువీకరణ పత్రాలను మార్ఫింగ్ చేసినట్లు తెలుస్తోంది. పోలీసులు ఈ దిశగా విచారణ జరిపితే అసలు దోషులు బయటపడే అవకాశాలు ఉన్నాయని పలువురు భావిస్తున్నారు. సిరాజ్ అన్సారీ అనే వ్యక్తి 2025 జనవరి 16లో ఆర్సీ 022511735376 నంబర్ ద్వారా 'మీసేవలో నివాస ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. కానీ ఇదే నంబర్ మహబూబ్‌నగర్ జిల్లాలోని శేర్ వెంకటాపురం అశ్విని అనే అమ్మాయి పేరుతో జారీ అయిన ధ్రువీకరణ పత్రాన్ని ఇచ్చోడ మండలంలోని ఇస్లాంనగర్ నివాసిగా సిరాజ్ అన్సారీ మార్ఫింగ్ చేశారు.





## ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవాలి

### డాక్టర్ విశారదన్ మహారాజ్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలేనని ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆరోపించారు. ప్రభుత్వమే రైతులను ఆత్మహత్యకు ప్రేరేపించి చంపుతుందని మండిపడ్డారు. లక్ష కిలోమీటర్ల మన భూమి రథయాత్రలో భాగంగా వారం తలమడుగు మండలంలో పర్యటించారు. మండలంలోని సుంకిడి గ్రామానికి చెందిన రైతు కుమ్మరి లింగన్న ఇటీవల పంట దిగుబడి రాక, ప్రభుత్వం రుణమాఫీ జమ చేయకపోవడంతో అప్పుల బాధతో ఇటీవల తన పంట చేనులోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వారి కుటుంబ సభ్యులను ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈ సందర్భంగా విశారదన్ మహారాజ్ మాట్లాడుతూ.. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబ సమస్యలను వెంటనే ప్రభుత్వం తీర్చాలని, రుణమాఫీ, రైతు ఇన్సూరెన్స్ ప్రభుత్వం నుంచి అందజేసి అదుకోవలన్నారు. కుటుంబలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రజలే ఎక్కువ మంది చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పంట నష్టపోయామని మస్థాపంతో ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కుటుంబ పెద్ద చనిపోతే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. రైతుల పక్షాన పోరాటం చేస్తామని రైతులు అధైర్యపడొద్దన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు అగ్గిమల్ల గణేష్ మహారాజ్, గ్రామస్తులు మగ్గిడి ప్రకాష్, మండల అధ్యక్షులు నవీన్, నాయకులు గంగన్న రామచందర్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# భూ-భారతితో రెవెన్యూ వ్యవస్థలో కీలక మార్పులు



**ఆదిలాబాద్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టంపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించేందుకు ఆదిలాబాద్ జిల్లా అధికార యంత్రాంగం పలు అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగానే సాత్నాల మండలం, తలమడుగు మండలంలో మంగళవారం నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సులో డీసీసీబీ చైర్మన్ అడ్డి బోజారెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా మండల రైతులు వివిధ భూమి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ కొత్త భూభారతి చట్టం రైతుల సమస్యల పరిష్కారానికి రూపొందించిన చట్టం అని అందరికీ న్యాయం జరిగేలా చట్టం రూపొందించబడిందని తెలిపారు. రైతులు ఎవరూ కూడా ఆందోళన చెందనవసరం లేదని, నూతన చట్టాన్ని ఏప్రిల్ 14వ తేదీన అమలులోకి వచ్చిందని, దీని ఫలితంగా తెలంగా ణ రెవెన్యూ వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. ఈ నెల 17వ తేదీ నుంచి 30వ తేది వరకు అన్ని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి, రైతులు ఈ చట్టంలో ఉన్న అంశాలను తెలుసుకొని, సదస్సులో తెలుసుకున్న విషయాలను గ్రామాలలో ఉన్న ప్రజలకు అవగాహన కల్పించాలని ఆన్నారు. ధరణి స్థానంలో భూ-భారతి పోర్టల్ అందుబాటులోకి వచ్చిందని, భూ భారతి పోర్టల్ ద్వారా నే క్రయవిక్రయాలు జరుగుతాయన్నారు. భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తు చేసుకోవడానికి గతంలో పోర్టల్లో 33 మాడ్యూళ్లు ఉండేవి. అయితే భూ భారతిలో ఈ విధానాన్ని సులభతరం చేశారని, మాడ్యూళ్ల సంఖ్యను 33 నుంచి 6 కు కుదించారన్నారు. ఈ నూతన చట్టం ప్రకారం మ్యుటేషన్‌కు మ్యాప్ తప్పనిసరిగా ఉంటుందని, వారసత్వ భూముల విషయంలో తప్పులు జరగకుండా చర్యలు, క్షేత్రస్థాయి విచారణ తర్వాతే ప్రక్రియ ముందుకు సాగుతుందని, నిర్ణీత కాలంలో విచారణ చేసిన తర్వాతనే పాస్ పుస్తకాలు జారీ అవుతాయన్నారు. భూ భారతి చట్టంలో భూమి హక్కులు భద్రం, భూ సమస్యల సత్వర పరిష్కారం కొరకు రైతు మేలు కోసం ప్రజాపాలన లో చారిత్రక మార్పు వచ్చిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సలోని, అదనపు కలెక్టర్ శ్యామలా దేవి పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

పాఠశాలలు, కళాశాలల విద్యార్థులపై మాదక ద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, వినియోగాన్ని నిరోధించేందుకు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మాదక ద్రవ్యాలు వినియో గించడం వల్ల కలిగే నష్టాలను ర్యాలీలు, వ్యాసరచన, చిత్రలేఖనం, ఇతర పద్దతుల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల అసాధారణ ప్రవర్తనను గమనిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయాధికారులు జిల్లాలో గంజాయి సాగు చేయకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మాదక



ద్రవ్యాలను అరికట్టే పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో డీసీపీ భాస్క ర్, అదనపు కలెక్టర్ మోతిలాల్, ఆర్డీవోలు శ్రీనివాసరావు, హరికృష్ణ పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన యూత్ అధ్యక్షుడు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఇండస్ట్రీస్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని మంగళవారం బెల్లంపల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సన్నీ బాబు రాష్ట్ర సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు మధు శ్రీధర్ బాబును కలిసిన వారిలో పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ నాయకులు అఖిల్, శాహ్నావాజ్ తదితరులు ఉన్నారు.





# గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు

**- ఇచ్చోడ మండలంలో 180 గంజాయి మొక్కలు స్వాధీనం**

**- విలువ దాదాపు రూ.18 లక్షలు - నలుగురు నిందితులపై కేసు నమోదు**

**- వివరాలు వెల్లడించిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఇచ్చోడ, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో గంజాయి సాగు, రవాణా నిర్మూలనకు పోలీస్ శాఖ వ్యూహాత్మకంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్టు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యలయం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రజలు మత్తు పదార్ధాలు దూరంగా ఉండాలన్నారు. ఇచ్చోడ మండలం సల్యాడ గ్రామం నందు అక్రమంగా పంట పొలాల మధ్యలో గంజాయి మొక్కలు పెంచు తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేయగా.. నలుగురి పంట పొలాలలో 180 గంజాయి మొక్కలు లభించినట్లు తెలిపారు. వాటి విలువ బహిరంగ మార్కెట్‌లో 18 లక్షల రూపాయల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గంజాయిని ఆదిలాబాద్ జిల్లాలో లభించకుండా, పండించకుండా, వ్యాపారం చేయ కుండా, వినియోగించకుండా చూ స్తామని తెలిపారు. గంజాయి మొక్కలు పెంచుతున్న చహకటి సోనే రావు, దుర్వాలవకుష్, అర్క జంగుబాపు, దుర్వా అరుణపై కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి నిర్మూలనకు జిల్లా పోలీస్ యంత్రాంగం అహర్నిశలు కష్టపడుతూ కృషి చేస్తుందని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో గంజాయి సరఫరాదారులను, వర్తకదారులను, వినియోగదారులను, కనుగొనడంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో గంజాయి వినియోగదారులను గుర్తించడం కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాట చేయడం జరిగిందని తెలిపారు. కొంత మంది అక్రమ సంపాదన కోసం గంజాయిని సాగు చేయడంతో యువత, విద్యార్థులు గంజాయికి బానిసలుగా మారుతున్నారని అన్నారు. మత్తు పదార్థాలను నియంత్రించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైనా ఉందన్నారు. ఎవరైనా గంజాయిని సాగు చేసినట్లు తెలిస్తే ఎలాంటి సమాచారాన్ని అందజేయాలన్న మెసేజ్ యువర్ ఎస్పీ నంబర్ 87126 59973కు సమాచారాన్ని అందించవచ్చని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకోవడంలో కృషి చేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, సీఐ ఈ భీమేష్, ఎస్ఐ తిరుపతి సిబ్బంది పాల్గొన్నారు.





# బార్‌కు లక్కీ డ్రా

**మంచిర్యాల, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేయనున్న బార్కు మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కుమార్ దీపక్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా నిర్వహించారు. హాజీపూర్ మండలం నమ్నూర్‌కు చెందిన నడిపెల్లి ధనుంజయ్ రావు లక్కీడ్రాలో గెలుపొందినట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి నందగోపాల్ తెలిపారు. 15 దరఖాస్తులు రాగా లక్కీ డ్రా ద్వారా విజేతను ఎంపిక చేశారు. ధనుంజయ్‌రావుకు ఎంపిక పత్రాన్ని అందజేశారు. సీఐ గురువయ్య, ఎస్సైలు పాల్గొన్నారు. బెల్లంపల్లిలో బార్ ఏర్పాటుకు ఒకటే దరఖాస్తు రావడంతో మే 5వరకు గడువు పొడిగించినట్లు బెల్లంపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ జే. ఇంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల కోసం 8712658785 నంబరులో, బెల్లంపల్లి ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. మే 6న ఉదయం 11గంటలకు కలెక్టరేట్‌లో లక్కీడ్రా తీస్తామని ప్రకటించారు.



# జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

**ముథోల్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

అమెచ్యూర్ వుషూ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిరిసిల్లలో ఇటీవల నిర్వహించిన మూడో సబ్ జూనియర్, జూనియర్, రెండో సీనియర్ రాష్ట్రస్థాయి వుషూ పోటీల్లో జిల్లా క్రీడాకారులు సత్తాచాటారు. జిల్లాతోపాటు ఖేలో ఇండియా శిక్షణ కేంద్రం నుంచి 26 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. 11 బంగారు, ఆరు రజత, నాలుగు కాంస్య పతకాలు సాధించినట్లు ఖేలో ఇండియా కోచ్ జ్ఞానతేజ తెలిపారు. సబ్ జూనియర్ విభాగంలో నర్వాడే రుద్ర, అబ్దుల్ రెహమాన్, ఎం. శ్రేయాన్ కార్తికేయ, వాగ్మారే కరణ్, రాథోడ్ కృష్ణ, రూప భాదూర్, తోకల్వాడ్ అరవింద్, జాదవ్ ఆర్యన్ బంగారు



పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. జూనియర్ విభాగంలో రాంచరణ్, హర్షవర్ధన్ శర్మ, సీనియర్ విభాగంలో కొట్టె స్వరూప బంగారు పతకాలు కై వసం చేసుకున్నట్లు తెలిపారు. వీరు మే, జూన్‌లో నిర్వహించనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు.

# ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు



**సారంగాపూర్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలో మంగళవారం ఇన్చార్జి డీఆర్డీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. జనవరి 1, 2024 నుంచి మార్చి 3, 2025వరకు మండల వ్యాప్తంగా అవెన్యూ ప్లాంటేషన్, పల్లె ప్రకృతి వనాల్లో నాటిన మొక్కలు చనిపోయిన విషయం, నష్టాన్ని తనిఖీ బృందం సభ్యులు వెల్లడించారు. మహవీర్ అండాలో అధిక మస్టర్లు వేసి దాదాపు రూ.4 లక్షలు కూలీలు, మేట్ పంచుకున్నట్లు తెలిపారు. దీనిని కూలీలు రాతపూర్వకంగా అంగీకరించగా, అధికారులు మళ్లీ విచారణకు ఆదేశించారు. తనిఖీ బృందం సభ్యులు నిరాకరించి ఇద్దరు మేట్లను తొలగి స్తున్నట్లు ప్రకటించారు. దుర్గానగర్‌లోనూ ఇలాంటి అక్రమాలు జరిగినట్లు వెల్లడించారు. మహవీర్‌అండాకు చెందిన ఒకే కుటుంబానికి మూడు జాబ్కార్డులు జారీ చేసి 236రోజుల పని కల్పించిన విషయమై ఇన్చార్జి డీఆర్డీవో మేట్, ఫీల్డ్ అసిస్టెంట్లను వివరణ కోరగా, గమనించలేదని బదులిచ్చారు. మహవీర్‌అండా, దుర్గానగర్ తల్లిదండ్రుల పేరిట మైనర్లతో పనులు చేయించినట్లు బృందం సభ్యులు వెల్ల డించగా, మేట్పై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీడీ నాగవర్ధన్, ఎంపీడీవో లక్ష్మీకాంతరావు, ఫిర్యాదుల పరిష్కార అధికారి నవీన్, ఎంపీవో అ జీజాఖాన్, ఏపీవో లక్ష్మారెడ్డి, ఎస్టీఎం దత్తు, ఎస్ఆర్పీలు సాంబశివాచారి, కార్యదర్శులు పాల్గొన్నారు.




# మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు

**మైనర్లకు వాహనాలు ఇచ్చిన చర్యలు**

**నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల**

**నిర్మల్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

ఇటీవల జిల్లా ఎస్పీ జానకి షర్మిల జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణపై, రోడ్డు ప్రమాదాలపై, రోడ్డు ప్రమాదాలు జరిగే కారణాలపై ప్రత్యేక దృష్టి సారించి పలుమార్లు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించటం జరిగింది. ఇందులో భాగంగానే ఆదివారం మైనర్ డ్రైవింగ్‌ల మీద స్పెషల్ డ్రైవ్ చేసి జిల్లాలో సుమారుగా 100 కేసులు బుక్ చేయటం విదితమే. ఈ రోజు జిల్లా పోలీస్ ముఖ్య కార్యాలయంలో 91 మైనర్లకు, 107 మంది తల్లిదండ్రులకు జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాత్రి వేళల్లో హొటళ్లలో, డాబాల్లో మద్యం సేవించి వాహనాలు నడపటం వాళ్ళ ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అని గ్రహించి, ఇందులో భాగంగానే గతం లో దాబాలాపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అదేవిధంగా ఆదివారం మైనర్ డ్రైవింగ్‌లపై స్పెషల్ డ్రైవింగ్ చేయటం జరిగింది. తల్లిదండ్రులకు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్ద అని అందుకే ఇప్పుడు రెండు సార్లు కౌన్సిలింగ్ ఇచ్చి వాహనాలు ఇస్తున్నామని మరల ఇలా తప్పు చేస్తే తల్లిదండ్రుల మీ, వాహన యజమానులమీద చట్ట పంమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి మైనర్ పిల్లల తల్లిదండ్రులకు మరియు వాహన యజమానులకు పీపీటీ ద్వారా కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఆర్ఐలు రాం నిరంజన్ రావు, శేఖర్, రమేష్, రామ కృష్ణ, ఆర్.ఎస్ఐ లు, పట్టుబడిన మైనర్లు, వారి తల్లిదండ్రులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి పర్యటన జయప్రదం చేయాలి

**ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు**

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

జాతీయ రహదారి ప్రారంభోత్సవం సందర్భంగా హాజరుకానున్న కేంద్ర మంత్రి నితీష్ గడ్కరీ పర్యటనను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు కోరారు. మంగళవారం రెబ్బెన మండలం కాగజ్‌నగర్ క్రాస్ రోడ్ సమీపంలో హెలిపాడ్, సభాస్థలిని నేషనల్ హైవే ప్రాజెక్టు అధికారి మణికుమార్, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ 3500 కోట్ల అంచనాతో మంచిర్యాల నుండి ఆసిఫాబాద్ జిల్లా మహారాష్ట్ర సరిహద్దు వరకు నిర్మించిన 363 జాతీయ రహదారిని అధికారికంగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. నితిన్ గడ్కరీతో పాటు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, అదిలాబాద్ ఎంపీ నగేష్‌తో పాటు ఎమ్మెల్యేలు పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మాజీ అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొంగ సత్యనారాయణ, ఓబీసీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటేష్, జిల్లా కోశాధికారి అరుణ్‌లోయ నాయకులు అశోక్, విశ్వేశ్వర్, శ్రీనివాస్, శ్యామ్, అరిగేల మల్లికార్జున్, శంకర్, ప్రవీణ్, కృష్ణ, తిరుపతి, సంపత్, సుమిత్ పాల్గొన్నారు.





- కంపు కొడుతున్న కుభీర్ మండలంలోని పలు కాలనీలు
- పేరుకున్న చెత్తకుప్పలు..
- పట్టించుకోని పంచాయతీ అధికారులు
- రోగాల బారిన పడుతున్న స్థానిక ప్రజలు
- నిరుపయోగంగా చెత్త సేకరణ వాహనాలు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని యంత్రాంగం
- నిధుల సాకుతో అధికారుల నిర్లక్ష్యం
- మురుగున పడుతున్న పారిశుద్ధ్య నిర్వహణ..

## బస్తీమే సవాల్

# కంపు.. కంపు..!

అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాల్సిన పల్లెలు దుర్వాసనతో కంపుకొడుతున్నాయి. ఇరువైపులా చెట్లతో స్వాగతం పలకాల్సిన రోడ్లు... చెత్తకుప్పలతో పలకరిస్తున్నాయి. వ్యర్థాల గుట్టలు దర్శనమిస్తున్నాయి. దోమలు, పందులు వీధుల్లో స్వైర విహారంతో రోగాలు పలకరిస్తున్నాయి. ముధోల్ నియోజకవర్గంలోని మేజర్ గ్రామ పంచాయతీ కుభీర్ మండలంలో ఎక్కడ చూసినా ఇవే దృశ్యాలు కనిపిస్తున్నాయి. నీటి కష్టాలు ఎన్ని ఉన్నా వీధుల్లో నిలిచే మురికి కుంటలకు మాత్రం కొదవుండట్లేదు. వేసవి కాలంలోనూ దోమలకు నిలయంగా మారాయి. అధికారుల పట్టింపులేని తనంతో ఈ పరిస్థితి ఇంకా అధ్వానంగా మారింది. నిధుల లేమి సాకుతో డ్రైనేజీల నిర్వహణ మురుగున పడిపోతోంది. చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు మురికి కాల్వల్లో నిండి దుర్గంధం వెదజల్లుతున్నాయి. ఇక్కడే... దోమలు, పందులు స్వైరవిహారం చేస్తూ జనాలకు రోగాలను అంటిస్తున్నాయి.



**కుభీర్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

కుభీర్ మేజర్ పంచాయతీలోని పలు వీధులు కంపుకొడుతున్నాయి. దీంతో ప్రజలు బయటకు రావాలంటే ముక్కు మూసు కోవలసిందే. మరికొన్ని చోట్ల మురుగునీరు రోడ్లపైనే ప్రవహిస్తోంది. కుభీర్ మండలంలోని పలు కాలనీల్లో ఉన్న కాలువల్లో నెలల తరబడి చెత్త పేరుకుపోయి మురికినీటి నిలువతో భయంకరమైన కంపు కొడుతోంది. రోడ్ల వెంబడి వెళ్లే పాదాచారులు, వాహనదారులు ముక్కులు మూసుకుని వెళ్ళాల్సి వస్తోంది. సాయంత్రం 6 గంటలకు అయిందంటే మురుగు కాలువల్లోని దోమల దెబ్బకు ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. పేరుకే మేజర్ గ్రామ పంచాయతీ గ్రామంలో చూస్తే అన్ని సమస్యలే మురికి కాల్వలలో చెత్తా చెదారం నిండిపోయి తీవ్ర దుర్గంగాన్ని వెదజల్లుతున్నాయి దుర్వాసనను భరించలేక స్థానికులు రోగాల బారిన పడుతున్నారు. మేజర్ గ్రామ పంచాయతీలోనే పరిస్థితి ఇలా ఉంటే మారుమూల గ్రామాల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. సమస్యను పరిష్కరించాల్సిన అధికారులు నిధుల సాకుతో పంచాయతీ అధికారి పనులు చేయించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి

**నిరుపయోగంగా చిత్త సేకరణ వాహనాలు...**

ప్రభుత్వం గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు చెత్త సేకరణ వాహనాలను కొనుగోలు చేసింది అయితే పంచాయతీ అధికారులు చిన్న రిపేర్ వచ్చిన చేయించకుండా చెత్తకుప్పల్లో వాహనాలు వదిలేస్తున్నారు. నిర్వహణ లోపంతో చెత్త సేకరణ వాహనాలు మీరు ఉపయోగంగా మారింది. ఓవాహనాన్ని విఠలేశ్వర సమీపంలోని టిటిడి కల్యాణ మండపం పక్కకు నిరుపయోగంగా వదిలేశారు. వాహనం నిరుపయోగంగా వదిలేయడంతో తుప్పు పట్టి పోతోంది.

**నిధుల సాకుతో చేయని పనులు...**

గ్రామాలలో ఏర్పడ్డ సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరగా నిధులు రావడం లేదు సమస్యలు ఎలా పరిష్కరిస్తామని సమాధానం ఇస్తున్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని అధికారులు ఓపక్క చెబుతున్నారు. కానీ ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని మల్టీపర్పస్ వర్కర్స్‌లకు జీతాలు ఇస్తోందని ఉన్నత అధికారులు చెబుతున్నారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం కూడా ప్రభుత్వ నిధులు విడుదల చేసినప్పటికీ గ్రామంలో చాలా నీటి సమస్యలు ఎదురవుతున్నాయి అధికారుల నిర్లక్ష్యం వల్లే గ్రామ అభివృద్ధి కుంటుపడుతోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కరించాలని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. మురికి కాలువలు శుభ్రం చేయడానికి నిధులకు ఏంటి సంబంధం అని ప్రశ్నిస్తున్నారు.

**మారని మండల అధికారుల తీరు..**

ప్రభుత్వం స్వచ్ఛభారత్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి నిధులు విడుదలు చేస్తోంది ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సైతం గ్రామంలో ఎన్నో పనులు చేపడుతున్నారు. అయినా ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదని అధికారులు చెప్పడం ఆశాస్పదంగా ఉందని నాయకులు మండిపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు జనరల్ ఫండ్ పేరుతో నిధులను విడుదల చేస్తోంది మల్టీపర్పస్ వర్కర్లకు, కరెంట్ బిల్, వెహికల్ ఈఎంఐ తదితర వాటికి నిధులను వాడుతున్నారు. అయితే ఏ చిన్న సమస్య ఏర్పడ్డ అధికారులు ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదని సమాధానం ఇస్తున్నారు. ప్రభుత్వలు నిధులు ఇవ్వకపోవడంతో సొంత డబ్బులతో గ్రామ పంచాయతీకి సంబంధించిన పనులు చేయిస్తున్నామని అంటున్నారు. ఇప్పటికే వేల రూపాయలు ఖర్చు చేశా మని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్య ఏర్పడ్డ ప్రతిసారి ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదని చెప్పడంతో ప్రభుత్వాలకు చెడ్డ పేరు వస్తోంది. నిధులు విడుదల చేసిన అధికారుల పనితీరు ప్రభుత్వాలకు చెడ్డ పేరు తెచ్చేలా ఉందని స్థానిక నాయకులు అధికారుల పని తీరుపై మండిపడుతున్నారు.



**ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం..**

కాలనీలలో తాగునీటి సమస్య ఉందని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పెడచెవిన పెడుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. తాగునీరు కోసం ఇబ్బందులు పడుతుంటే అధికారులు పట్టించుకోవడంలేదని మండిపడుతున్నారు. మురికి కాలువలలో చెత్త చెదారం నిండిపోయి దుర్గందాన్ని వెదజల్లుతున్నాయని మురికి కాలువలు శుభ్రం చేయాలని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులకు సమస్యను చెప్పడానికి వెళితే అక్కడ ఎవరు ఉండడం లేదని పలువురు కాలనీ వాసులు చెబుతున్నారు.



### గ్రామ పంచాయతీని సందర్శించి

## సమస్య పరిష్కరిస్తాం

కుభీర్ మేజర్ గ్రామ పంచాయతీని సందర్శించి గ్రామంలో నెలకొన్న నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని ఎంపీఓ మోహన్ సింగ్ అన్నారు. ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామ సమస్యల పరిష్కారం కోసమే గ్రామ పంచాయతీ అధికారిని నియమించినట్లు తెలిపారు.

-ఎంపీఓ మోహన్ సింగ్

# నేడు టెన్త్ ఫలితాలు

### సీఎం చేతుల మీదుగా మధ్యాహ్నం ఒంటిగంటకు విడుదల

**ఆదిలాబాద్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

పదో తరగతి ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. ఈ ఫలితాలను మధ్యాహ్నం ఒంటి గంటకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ పరీక్షల విభా గం అధికారులు ఓ ప్రకటన ద్వారా వెల్లడించారు. గతంలో విద్యాశాఖ మంత్రుల చేతుల మీదుగా పదో తరగతి ఫలి తాలు విడుదలయ్యేవి. అయితే, ప్రస్తుతం విద్యాశాఖ సీఎం వద్దే ఉంది. ఈ క్రమం లో ఈసారి ఫలితాల విడుదల కార్యక్రమానికి స్వయం గా సీఎం రేవంత్‌రెడ్డి హాజ రవుతున్నట్టు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్టారావు పేర్కొన్నారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు రాష్ట్రవ్యాప్తం గా పదో తరగతి



పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలకు దాదాపు 5 లక్షల మందికిపైగా విద్యార్థులు హాజరయ్యారు. జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తికావడం, మార్కుల మెమోలను ఎలా ఇవ్వాలన్న అంశంపై స్పష్టత రావడంతో ఫలితాల విడుదలకు అధికారులు సిద్ధమయ్యారు. ఇదిలా ఉంటే, ఇక నుంచి పదో తరగతి మెమోల్లో సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లు ఇవ్వనున్నారు. సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులతోపాటు విద్యార్థి సాధించిన మొత్తం మార్కులు, గ్రేడును పొందుపరచనున్నారు. చివరకు విద్యార్థి ఉత్తీర్ణత సాధించిందీ లేనిదీ తెలపనున్నారు. వీటితోపాటు కో కరిక్యులర్ కార్యక్రమాల్లో విద్యార్థులు సాధించిన గ్రేడ్లను పొందుపర్చనున్నారు.

# ఉపాధి సామర్థ్యాన్ని పెంచేందుకు శిక్షణ

**మంచిర్యాల, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**



ఉపాధి సామర్థ్యాన్ని పెంచే నైపుణ్య శిక్షణ పొందిన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని మంగళవారం కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంచిర్యాల కలెక్టరేట్లో ఆయన మాట్లాడుతూ 30 రోజులపాటు అర్హత గల యువతకు పరిశ్రమ సంబంధిత నైపుణ్యం అందించనున్నట్లు తద్వారా ఉపాధి అవకాశాలను పెంపొందించడం జరుగుతుందన్నారు. శిక్షణ మొదటి విడతలో భాగంగా 40 మందికి ఇంటర్వ్యూ నైపుణ్యాలను పెంపొందించడం జరుగుతుందని వెల్లడించారు.



## బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని
# సీఎంకు బహిరంగ లేఖ

**మంచిర్యాల, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి జిల్లాలో జరిగిన బిసి డిక్లరేషన్ సభలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బిసి హక్కుల పోరాట సమితి నాయకులు బహిరంగ లేఖను మంగళవారం పంపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేస్తామన్న హామీలను మరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, బిసి సబ్ ప్లాన్ ఏర్పాటు, ఐదు సంవత్సరాలలో బిసిల సంక్షేమానికి లక్ష కోట్ల బడ్జెట్ కేటాయింపు, అన్నీ జిల్లా కేంద్రాలలో బిసి భవనాల నిర్మాణం, నామినేటెడ్ పదవుల్లో 50 శాతం అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేని పక్షంలో ప్రభుత్వం బిసి సమాజం ముందు దోషిగా నిలబెడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి హక్కుల పోరాట సంఘం నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘం
# నాయకుల ముందస్తు అరెస్ట్



**మంచిర్యాల, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు మంగళవారం జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో జాతీయ బీసీ విద్యార్థి సంఘం నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. మంచిర్యాల పోలీసులు బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నస్పూర్ అఖిల్, శ్రావణ్, రాజ్‌కుమార్‌ను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా నస్పూర్ అఖిల్ మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థుల ఫిజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా ఇంత వరకీ ఒక స్కాలర్షిప్ కూడా విడుదల చేయలేదన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తును గుర్తుంచుకొని ఫీజు బకాయిలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తెలంగాణ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

## విధులకు ఆటంకం
# కలిగించిన వ్యక్తులపై కేసు

**ఆదిలాబాద్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

పంచాయతీ కార్యాలయ సిబ్బంది విధులకు ఆటంకపర్చిన వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. డీపీఓ ఫిర్యాదుతో ఆదిలాబాద్ రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఆరుగురితో పాటు మరికొందరిపై కేసు నమోదు చేయడం జరి గిందని టూ టౌన్ సీఐ సిహెచ్ కరుణాకర్ రావు తెలిపారు. తాంసి మండలంలోని ఈదుల్ల సావర్గం గ్రామంలో కాంటాక్ట్ పద్ధతిలో విధులు నిర్వర్తిస్తూ, ప్రమాదవశాత్తు మరణించిన ప్రభాకర్ శవంతో జిల్లా పంచాయతీ కార్యాలయం ఎదుట పలువురు నాయకులు ధర్నాకు దిగి, విధులకు ఆటంకపరచినందుకు గాను డీపీఓ శ్రీలత ఫిర్యాదుతో కిరణ్, ఆశన్న, అలాలి అజయ్, లంక రాఘవులు, మల్లేష్, స్వామిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# నేడు అక్షయ తృతీయ

- ఈ రోజు బంగారం కొనడం ఆనవాయితీ
తులం ధర రూ.98,600 - కొనుగోళ్లపై ప్రభావం చూపనున్న ధరలు
- జంకుతున్న సామాన్య, మధ్య తరగతి ప్రజలు



**ఆదిలాబాద్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

అక్షయ తృతీయతో పాటు బసవ జయంతి వేడుకలను బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలు ఘనంగా జరుపుకోనున్నారు. అక్షయ తృతీయ రోజు చాలా మంది ఎంతో కొంత బంగారం కొనడం ఆనవాయితీ. అక్షయం అంటే ఎప్పుడూ తరగనిది అని అర్థం. అక్షయ తృతీయ రోజు బంగారాన్ని కొనుగోలు చేస్తే తరిగిపోని సంపదగా ఉంటుందని నమ్ముతారు. అయితే ఈ సారి బంగారం పది గ్రాముల ధర రూ.లక్షకు చేరడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలకు భారంగా మారనుంది.

బంగారం ధర ఆకాశాన్నంటింది. తులం బంగారం ధర రూ.98,600గా ఉంది. గత ఏడాది అక్షయ తృతీయ రోజు ధర రూ.71,500గా ఉన్నది. ధర పెరగడంతో అక్షయ తృతీయ రోజు ఎంతో కొంత బంగారం కొనుగోలు చేయాలన్న మహిళల సెంటిమెంట్‌కు భారంగా మారింది. మూడు గ్రాములు కొనాలన్నా రూ.30వేలకుపైగా వెచ్చించాల్సి వస్తోంది. పెరిగిన ధరలతో ఈ యేడాది విక్రయాలు తగ్గే అవకాశముందని వ్యాపారులు చెబుతున్నారు.

# శ్రీరామ గోకులంలో 72వ 'గణపతి అథర్వ శీర్ష సహస్ర అభిషేకం'

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

లోక కళ్యాణార్థం అన్యోన్య బ్రాహ్మణ సహాయంతో పవిత్ర గోదావరి తీరమైన లక్షెట్టిపేట బ్రాహ్మణవాడలోని శ్రీరామ గోకులంలో మే 1వ తేదీ గురువారం శ్రీ వరసిద్ధి వినాయక సహిత శ్రీ రాధాకృష్ణ విగ్రహ స్థాపనలో భాగంగా ఉదయం 8.00 గంటల నుండి 72వ గణపతి అథర్వ శీర్ష సహస్ర అభిషేకం శివ సంకల్పం చేయడం జరుగుతుంది. పురాణం సుజాత రామన్నల కూతురు, అల్లుడు అయిన మనోరమ గౌతం రాంపెల్లి (మంథని) సౌజన్యం, సంపూర్ణ సహకారంతో జరిగే సహస్ర అభిషేకంలో వందలాది మంది వేద బ్రాహ్మణులు పాల్గొంటారు. దక్షిణ గంగాగా ప్రసిద్ధి చెందిన గోదావరి తీరాన భూమాతకు ఆభరణమైన గోమాత నిలయమైన శ్రీరామ గోకులంలో శ్రీ గణపతి, రాధాకృష్ణ దివ్య సన్నిధిలో గణపతి సహస్ర అభిషేకం నిర్వహించడం ఎంతో అపురూపం. "సహస్రవర్తనాత్ యం యం కామ మధీతే తం తమనేన సాధయేత్" అని ఉపనిషత్ వాక్యం. అనగా ఎవరైతే ఈ అథర్వ శీర్షిమును వెయ్యి సార్లు పటిస్తారో వారికి కాని పని అంటూ ఏమి ఉండదు. నదీతీరం, గోశాల, స్వామి సన్నిధిలో జరిగే అభిషేకంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ నిర్వాహకులు తెలిపారు. 73వ గణపతి అథర్వ శీర్ష సహస్ర అభిషేకం మే 2వ తేది(శంకర జయంతి), పంచ క్రోస ఉత్తర వాహిని గోదావరి తీరమైన చెన్నూర్ లోని శివాలయం(అంబా అగస్త్రేశ్వర)లో ఉదయం 8.00 నుండి 74, 75వ సహస్రం మే 3,4 రెండు రోజులు హైదరాబాద్‌లో సువర్ణ భారతి గోశాల బైరామల గూడలో జరుగుందని నిర్వాహకులు తెలిపారు.

# నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో నీట్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన నీట్ కేంద్రాన్ని మంగళవారం ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ డేవిడ్ కలిసి పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మే 4న నిర్వహించే నీట్‌కు జిల్లాలో 287 మంది హాజరవుతారని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు కల్పించాలన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే విద్యార్థులను కేంద్రాల్లోకి అనుమతిస్తారని, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. ప్రశ్నపత్రాలను పూర్తి బందోబస్తుతో భద్రపరిచినట్లు పేర్కొన్నారు. సమావేశంలో పరీక్ష సమన్వయకర్త లక్ష్మీనరసింహా, పర్యవేక్షకులు ఉదయ్ బాబు, శశిధర్ పాల్గొన్నారు.

# బార్ల ఎంపికకు లక్కీ డ్రా తీసిన కలెక్టర్





**ఆదిలాబాద్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ పట్టణంలో గతంలో రెన్యూవల్ కాకుండా మూతపడ్డ మూడు బార్ల స్థానంలో కొత్తవాటి ఏర్పాటు కోసం జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఇటీవల దరఖాస్తులు స్వీకరించారు. 61 మంది వ్యాపారులు దరఖాస్తు చేసుకున్నారు. వాటి కేటాయింపు కోసం మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లక్కీ డ్రా ప్రక్రియ నిర్వహించారు. కలెక్టర్ స్వయంగా డ్రా తీసి ఎంపిక చేశారు. నార్నూర్ మండలం భీంపూర్ గ్రామానికి చెందిన విక్రం నాయక్, ఇంద్రవెల్లి మండలంలోని ముత్నూర్కు చెందిన జైస్వాల్ శుభం, పట్టణంలోని సుందరయ్యనగర్కు చెందిన ఎ.కళ్యాణిలను అదృష్టం వరించింది. ఎంపికైన వారికి కలెక్టర్ చేతుల మీదుగా కేటాయింపు ఉత్తర్వులు అందజేశారు. ఇందులో డీపీఈవో వై.హిమశ్రీ, సీఐలు విజేందర్, అక్బర్ హుస్సేన్, గంగారెడ్డి, ఎస్సై అరుణ్ కుమార్ పాల్గొన్నారు.



# పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

**ఇచ్చోడ, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

పార్టీ పటిష్టత కోసం నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని పీసీసీ జిల్లా పరిశీలకులు తాహెర్ బిన్‌హందాన్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజ ల్లోకి తీసుకెళ్లాలని కోరారు. పార్టీ కోసం కష్టపడే వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం ఆయనను స్థానిక నాయకులు శాలువాతో సన్మానించారు. పార్టీ మండల అధ్యక్షుడు కళ్లెం నారాయణ రెడ్డి, నాయకులు ముస్తాఫా, భీంరెడ్డి, మహబూబ్, ఆసీఫ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి కోసం నిరసన



**కౌటాల, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని, సమస్య పరిష్కరించాలని మంగళవారం కౌటాల మండలం వీరవెల్లి గ్రామంలోని నిరుపయోగంగా ఉన్న చేతిపంపు వద్ద మహిళలు నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ 20 రోజులుగా ఎస్సీ కాలనీలోని చేతిపంపు పనిచేయడం లేదని, మిషన్ భగీరథ నీరు సైతం సక్రమంగా రావడం లేదని తెలిపారు. సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. స్థానికంగా బోర్లు ఉన్న వారిని నీళ్లు అడిగి తాగుతున్నామని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తాగునీటి సమస్యలు తీర్చాలని అధికారులను కోరారు.

# ప్రజల అవసరాలకు ఇసుక రీచ్‌లు

**జైపూర్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా ప్రజల అవసరాలు తీర్చడానికి ఇందారం వద్ద మరో ఇసుక రీచ్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. జైపూర్ మండలంలోని ఇందారం గోదావరి బ్రిడ్జి వద్ద మైనింగ్ శాఖ ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌ను మంగళవారం ఆయన మైనింగ్ ఏడీ జగన్మోహన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మన ఇసుక వాహనం ద్వారా సరఫరా చేస్తారని తెలిపారు.

**MOVIE TIME**
బుధవారం | 30 ఏప్రిల్ | 2025

## పూలపూల డ్రెస్‌లో రకుల్

నటి రకుల్ ప్రీత్ సింగ్ సోషల్ మీడియాలో మరో లేటెస్ట్ ఫొటో షూట్ షేర్ చేసింది. ఫ్లోరల్ అవుట్ ఫిట్ రకుల్ స్టన్నింగ్ లుక్స్ కుర్రాళ్లను ఫిదా చేస్తున్నాయి. ఈ ఫొటోలపై మీరు ఓ లుక్కేయండి. ప్రస్తుతం సినిమాల్లో కనిపించకపోయినా.. సోషల్ మీడియాలో స్టన్నింగ్ ఫొటో షూట్లతో రెచ్చిపోతుంది రకుల్. తాజాగా ఓ బ్రాండ్ ప్రమోషన్స్ లో భాగంగా ఈ బ్యూటీ చేసిన ఫొటో షూట్ నెట్టింట వైరల్ అవుతోంది. ట్రెండీ ఫ్లోరల్ అవుట్ ఫిట్ లో రకుల్ ఫోజులు నెటిజన్లను ఫిదా చేస్తున్నాయి. పెద్ద చెవిపోగులు, మెడలో హారంతో స్టైలిష్ లుక్ కి ట్రెడిషనల్ టచ్ ఇచ్చింది ఈ ముద్దుగుమ్మ. పెళ్లి తర్వాత సినిమాల నుంచి గ్యాప్ తీసుకొని మ్యారీడ్ లైఫ్ ఎంజాయ్ చేస్తుంది. టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకున్న రకుల్ బాలీవుడ్ 'రామాయణం' లో సూర్పనఖ పాత్రకు రకుల్ ని ఎంపిక చేసినట్లు సమాచారం.





## విడుదలకు ముహూర్తం ఫిక్స్...

ఎన్టీఆర్ - డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబోలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ #NTRNeel. ఈ సినిమా అనౌన్స్ చేసినప్పటి నుంచి ఫ్యాన్స్ లో రోజురోజుకు క్యూరియాసిటీ పెరిగిపోతుంది. ఈ క్రమంలో తాజాగా సినిమాకు సంబంధించి అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్న రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. NTRNeel వచ్చే ఏడాది 2026 జూన్ 25న విడుదల కానున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ పోస్టర్ రిలీజ్ చేశారు. అలాగే మ్యాన్ ఆఫ్ మాసెస్ తారక్ పుట్టినరోజున సందర్భంగా మూవీ గ్లిమ్ప్స్ వీడియో విడుదల చేయనున్నట్లు తెలిపారు. దీంతో నందమూరి అభిమానులు పండగ చేసుకుంటున్నారు. ప్రస్తుతం చిత్రబృందం సినిమా షూటింగ్ లో బిజీగా ఉంది. ఇటీవలే తారక్ సినిమా సెట్స్ లో జాయిన్ అయ్యారు. ప్రస్తుత షెడ్యూల్‌ను మంగళూరులో చిత్రీకరిస్తున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. మే వరకు ఈ షెడ్యూల్ కొనసాగనున్నట్లు సమాచారం. హై-ఆక్టేన్ యాక్షన్, గ్రాండ్ విజువల్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని మైత్రీ మేకర్స్ బ్యానర్ పై కళ్యాణ్ రామ్ నందమూరి, నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరి కృష్ణ కొసరాజు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇదిలా ఉంటే ఎన్టీఆర్ 'వార్ 2' ఈ ఏడాది ఆగస్టు 14న థియేటర్స్ లో సందడి చేయనుంది. ఈ సినిమాతో తారక్ బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్నారు. ఇందులో హృతిక్, తారక్ మధ్య యాక్షన్ సీక్వెన్సెస్ నెక్స్ట్ లెవెల్లో ఉండబోతున్నట్లు తెలుస్తోంది.

## ఆడాళ్ళు బొద్దింకలు..



అల్లు అరవింద్ గీత ఆర్ట్స్ నిర్మాణంలో తెరకెక్కిన లేటెస్ట్ యూత్ ఫుల్ యాక్షన్ ఎంటర్ టైనర్ 'సింగిల్'. శ్రీవిష్ణు హీరోగా, కేతిక శర్మ, లవ్ టుడే ఫేమ్ ఇవానా హీరోయిన్లుగా నటించిన ఈ మూవీ మే 9న థియేటర్స్ లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా మూవీ ట్రైలర్ రిలీజ్ చేయగా.. సూపర్ హిట్ రెస్పాన్స్ వచ్చింది. అయితే ట్రైలర్ లో "ఆళ్ళు లేడీస్ రా.. అంటే కాక్రోచెస్! వాళ్ళు చచ్చిపోరు, మనల్ని చంపేస్తారు" అనే డైలాగ్ మాత్రం సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. ఆడవాళ్లను బొద్దింకలతో పోల్చడానికి కారణమేంటి అని చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలో నిన్న జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో దీనిపై క్లారిటీ ఇచ్చారు నిర్మాత అల్లు అరవింద్. అణుబాంబులు పేలినా బొద్దింకలు జీవించగలవని.. అలాగే అమ్మాయిలు క్లిష్ట పరిస్థితులను కూడా ఎదుర్కొని నిలబడగలరు అనే ఉద్దేశంతో సినిమాలో ఈ డైలాగ్ వాడినట్లు అల్లు అరవింద్ తెలిపారు. అలాగే సినిమా చాలా ఫ్రెష్ కాన్సెప్ట్ తో ఉంటుందని, కడుపుబ్బా నావిస్తుందని చెప్పారు.

## పొట్టి స్కర్ట్‌లో సెగలు రేపుతున్న యానిమల్ బ్యూటీ



యానిమల్ మూవీతో నేషనల్ క్రష్‌గా మారిపోయిన త్రిప్తి దిమ్రి సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా బీచ్‌లో పొట్టి స్కర్ట్‌లో ఉన్న ఫొటోలను షేర్ చేసింది. ప్రస్తుతం ఇవి సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. యానిమల్ మూవీతో త్రిప్తి దిమ్రి నేషనల్ క్రష్‌గా మారిపోయింది. ఈ మూవీతో ఒక్కసారిగా ఫాలోవర్లు కూడా భారీగా పెరిగారు. త్రిప్తి సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. ఎప్పటికప్పుడూ ఫొటోలను షేర్ చేస్తుంటుంది. అయితే తాజాగా ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.



### బాధిత కుటుంబానికి

## ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే

**నిర్మల్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న బాధితడి కుటుంబీకులకు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఎల్ఓసీని అందజేశారు. దిలావర్ పూర్ మండల కేంద్రానికి చెందిన నిమ్మల నర్సయ్య కొండగట్టు వీరాంజనేయ స్వామి ఆలయానికి వెళ్లి వస్తుండగా ప్రమాదం జరిగింది. ఇందులో తీవ్ర గాయాలపాలం హైదరాబాద్ లో చికిత్స పొందుతున్నాడు. రూ.2,75,000లు చికిత్స కోసం చెక్కు రూపంలో అందజేశారు.

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

## వేగవంతం చేయాలి

**దహెగాం, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మండలంలోని దిగిడలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, నర్సరీ పనులు, సీసీరోడ్ల నిర్మాణాలు, తాగునీటి వనరులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో అలసత్వం ప్రదర్శించొద్దన్నారు. వర్షాకాలం నాటికి మొక్కలు సిద్ధం చేయాలన్నారు. తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఆర్డీడబ్ల్యూఎస్ ఏఈ ఇనోస్, ఈజీఎస్ ఏపీవో కల్పన తదితరులున్నారు.

### డీఎంహెచ్‌వోకు

## ఏసీబీ పేరిట ఫేక్ కాల్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్‌కు మంగళవారం ఏసీబీ అధికారి అంటూ ఓ ఫోన్ కాల్ వచ్చింది. ఓ అపరిచిత వ్యక్తి కాల్ చేసి తాము ఏసీబీ అధికారులమంటూ.. మీరు ఎన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నారు.. ఏంటి అనే వివరాలను అడిగారు. మీ పేరేంటి అని అవతల వ్యక్తిని డీఎంహెచ్ ఓ అడగగా.. మీరు ఇన్ని సంవత్సరాలుగా ఉద్యోగం చేస్తున్నారు మీకు ఏసీబీ అధికారులు ఎవరో కూడా తెలియదా..? అంటూ అవతల వ్యక్తి మాట్లాడి ఫోన్ పెట్టేసినట్లు డీఎంహెచ్ ఓ నరేందర్ రాథోడ్ వెల్లడించారు. ఈ విషయమై స్థానిక ఏసీబీ అధికారులను సంప్రదించగా.. తమ ఏసీబీ శాఖ నుంచి అలా ఫోన్ కాల్స్ రావని.. ఫేక్ కాల్స్ పట్ల అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టం- 2025 ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ రైతువేదికలో మంగళవారం భూభారతి చట్టంపై అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆర్డీవో లోకేశ్వర్రావుతో కలిసి అవగాహన కల్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టంపై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇందులో అప్పీలు వ్యవస్థ కీలకమన్నారు. తహసీల్దార్ జారీ చేసిన ఉత్తర్వులతో రైతుకు న్యాయం జరగకపోతే ఆర్డీవో, సబ్ కలెక్టర్కు అప్పీలు చేసుకోవచ్చని, అక్కడా న్యాయం జరగని పక్షంలో కలెక్టర్ ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు. విరాసత్ సమయంలో కుటుంబ సభ్యులందరికీ నోటీసులు జారీ చేస్తారన్నారు. జూన్ 2 తర్వాత రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో తహసీల్దార్ రోహిత్, ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సైబర్ సెల్, ఐటీ కోర్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎస్పీ

### లా అండ్ ఆర్డర్ కంట్రోల్, నేరస్తులను కనుగొనడంలో, నేరాలు నియంత్రించడంలో కీలం..



**ఆదిలాబాద్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ పోలీసు ముఖ్య కార్యాలయంలో నూతనంగా సైబర్ సెల్ ఐటీ కోర్ కార్యాలయాన్ని ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రారంభించారు. యూనిఫాం వేసుకున్న పోలీసు సిబ్బంది ప్రజలకు ఒకవైపు కని పిస్తుండగా మరోవైపు సిబ్బంది పోలీసు వ్యవస్థకు వెన్నెముకలా పనిచేస్తుందన్నారు. లా అండ్ ఆర్డర్ కంట్రోల్, నేరస్తులను కనుగొనడంలో, నేరాలు జరగ కుండా నియంత్రించడానికి తోడ్పడుతుందని కొని యాడారు. ఐటి కోర్, సైబర్ సెల్ సిబ్బంది ప్రస్తుత ఆధునిక సమాజంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుగుణంగా పనిచేస్తూ, అందించబడిన పరిజ్ఞానాన్ని పూర్తిగా వినియోగించుకొని ప్రజలకు, పోలీసు వ్యవస్థకు అత్యాధునిక సదుపాయాలను సేవలను అందించడంలో కీలక పాత్రను పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా నేరస్థులను పట్టుకోవడంలో, నేరాలు జరిగిన సంఘటనలో కేసులను చేదించడంలో ముఖ్య భూమిక పాత్ర పోషిస్తూ ప్రజలకు పరోక్షంగా సేవలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. సైబర్, ఐటి సిబ్బంది రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో విధులను నిర్వర్తిస్తుంటారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం జిల్లా పోలీసు వ్యవస్థకు అత్యాధునిక సదుపాయాలను కల్పించిందని వాటిని సద్వినియోగం చేసుకుంటూ మరింత కృత నిశ్చయంతో విధులను నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో డీఎస్పీ పోతారం శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టీ మురళి, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ గోపికృష్ణ, సైబర్ సెల్ ఇంచార్జ్ సంజీవ్ కుమార్, ఐటీ సెల్ ఇంచార్జ్ మురాద్ అలీ పాల్గొన్నారు.




### ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌ను

## తనిఖీ చేసిన ఎస్పీ



**ఇచ్చోడ, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ అవరణలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న వాహనాల ప్రస్తుత పరిస్థితులను తెలుసుకుని త్వరితగతిన కేసుల పురోగతిని తెలుసుకుని తదుపరి కార్యచరణను అనుసరించాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రతగా ఉం చుతూ.. నవీకరించుకోవాలని సూచించారు. అత్యవ సర సమయంలో సిబ్బంది అందుబాటులో ఉంటే అప్రమత్తంగా ఉండాలని, అవాంఛనీయ సంఘటన చోటుచేసుకున్నప్పుడు నిమిషాల వ్యవధిలో సంఘట న స్థలాలకు చేరుకోవాలన్నారు. పెండింగ్లో ఉన్న కేసులను స్వయంగా పరిశీలించారు. ఆయన వెంట ఏఎస్పీ కాజల్సింగ్, సీఐ భీమేష్, ఎస్సై తిరుపతి పాల్గొన్నారు.



# పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి



**ఆదిలాబాద్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
దేశ వ్యాప్తంగా సాగలో ఉన్న ఆదివాసీ, పేదలకు పోడు హక్కు పత్రాలను ఇవ్వక పొగ, అటవీ భూములను అదాని, అంబానీ వంటి కార్పోరేట్ సంస్థలకు అప్పగించడానికి సిద్ధపడుతుందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్ అన్నారు. టైగర్ జోన్స్ పేరుతో ఆదివాసీలను అడవుల నుండి బయటకి వెళ్ళగుడుతున్నారని పేర్కొన్నారు. మే 20న కార్మిక, కర్షక, ప్రజా సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో సమ్మెను జయప్రదం చేయాలని ఆదిలాబాద్ లో ఏర్పాటు చేసిన సమ్మె సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఢిల్లీలో రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయిందన్నారు. రైతులు పెట్టిన పెట్టుబడికి అదనంగా 50% కలిపి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామన్న హామీ హామీగానే మిగిలిందని చెప్పారు. రైతాంగ పోరాటం ఫలితంగా రద్దు చేసిన నల్ల చట్టాలను దొడ్డిదారిన అమలు చేయడానికి సిద్ధపడుతుందని ఆరోపించారు. అందులో భాగంగానే విద్యుత్ సంస్కరణల చట్టాన్ని, మార్కెట్ ముసాయిదా సవరణ చట్టాన్ని అమలు చేయడానికి సిద్ధప డుతుందని చెప్పారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు గా మార్చి కార్మికులను ఆధునిక కట్టు బానిసలుగా, ప్రైవేట్ కార్పొరేట్ బహుళజాతి కంపెనీ యాజమాన్యాలకు అప్పగించాలని చూస్తున్నారని పేర్కొన్నారు. సంఘాన్ని పెట్టుకోవడం హక్కుల కోసం పోరాటం చేసే అవకాశాన్ని లేకుండా చేయాలని చూస్తున్నారని, 8 గంటల పని దినం 15 గంటలకు మార్చాలని ఆలోచన చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్ నాయక్, జిల్లా అధ్యక్షులు బండి దత్తాత్రి, ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సచిన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు స్వామి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.



### ఖానాపూర్ జూనియర్ సివిల్

## జడ్జి బదిలీ, ఘన సన్మానం

**ఖానాపూర్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న జితిన్ కుమార్ న్యాయవాదులు మంగళవారం వీడ్కోలు పలికారు. గజమాలతో సత్కరించి శాలువాలను వేశారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఇందులో ఏజీపీ ఆసిఫ్ అలీ, న్యాయవాదులు మట్టేరి శేఖర్, వెంకట, మహేందర్, పాశెట్టి శివ, సలీం ఖాన్, షబ్బీర్ పాషలు ఉన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**ముథోల్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
గంజాయి అమ్ముతున్న ఒకరిని పోలీసులు పట్టుకుని అరెస్టు చేసిన ఘటన మంగళవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. పట్టణ ఎస్ఐ కే. గణేష్ పోలీస్, రెవెన్యూ, ల్లా క్లూస్ టీం లు సిబ్బందితో సంయుక్తంగా రైడ్ నిర్వహించి పట్టణంలోని ఓవైసీ నగర్ కు చెందిన ముజామ్మిల్ హుస్సేన్ గంజాయి అమ్ము తుండగా పట్టుకున్నారు. అట్టి వ్యక్తి వద్ద సుమారు 1.140 కిలోగ్రాముల ఎండు గంజాయిని స్వాధీన పరుచుకొని జ్యుడీషియల్ రిమాండుకు పంపించడం జరిగిం దని పట్టణ సీఐ గోపీనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లు అర్హులకే ఇవ్వాలి

**జన్నారం, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
మండలంలోని 29 గ్రామపంచాయతీలో, ఇందిరమ్మ ఇండ్లను అర్హులకే ఇవ్వాలని, అంబేద్కర్ యువజన సంఘం ఖానాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు తౌటు సంజీవ్ అన్నారు. మంగళవారం ప్రెస్ క్లబ్లో మీడియాతో మాట్లాడారు రేండ్లగూడలో చాలామంది అరవులు ఉన్నప్పటికీ అర్హత లేని వారికి ఇళ్లను కేటాయించడం జరిగిందన్నారు. అధికారులు స్పందించి గ్రామాల్లో అర్హత ఉన్న వారిని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కోరుకున్నామన్నారు. లేకుంటే అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన అన్నారు.



భూ భారతి చట్టం ద్వారా పెండింగ్

# భూ సమస్యలకు పరిష్కారం

**రైతుల మేలు కోసమే భూభారతి చట్టం - ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి**

**వేమనపల్లి, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
రైతులకు మేలు చేయడం కోసమే ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. వేమనపల్లి మండలం నీల్వాయిలో రైతు వేదికలో మంగళవారం తెలంగాణ భూభారతి చట్టం భూ హక్కుల రికార్డ్ 2025 పై అవగాహన సదస్సు ను ఏర్పాటు చేశారు. శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జాయింట్ కలెక్టర్ సభావాత్ మోతీలాల్ కలిసి ఈ సదస్సులో మాట్లాడారు. భూభారతి చట్టంపై రైతులకు మేలు జరుగుతుందని పెండింగ్లో ఉన్న సాదాభాయ్ నామతో పాటుగా అన్ని రకాల సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయన్నారు. భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్ఓఆర్ చట్టంతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం ద్వారా రైతుల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భారతీయ నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలు రైతుల సమస్యలు పరిష్కారానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. భూమి ఒక రైతు జీవితానికి చాలా పెద్ద ఆధారమని ముఖ్యంగా భూభారత చట్టంలో అప్పీలు వ్యవస్థ చాలా కీలకమైందని అన్నారు. రైతులకు అన్యాయం జరిగితే అప్పీలు చేసుకోవడం ద్వారా న్యాయాన్ని పొందవచ్చన్నారు. గ్రామాలలో చాలావరకు భూమి హక్కుల గొడవలు ఉంటాయని కానీ భారతిలో రీ సర్వే కొనుగోలు పాలు పంపకాల దాన దస్తవేదులు విరాసతపట్ట మార్పిడికి తప్పనిసరిగా కమాతం జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ గొడవలు ఉండవని పేర్కొన్నారు. వ్యవసాయ భూములపై పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ప్రభుత్వం క్రమబద్ధీకరించేందుకు వీలు కల్పించిందని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో కలిసి లబ్ధిదారులకు 19 కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ, వేమనపల్లి తహసిల్దార్ రమేష్ ,ఎంపీడీవో కుమారస్వామి, మాజీ జెడ్పిటీసీ రుద్రభట్ల సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ సాబీర్ అలీ, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు రానీయొద్దు

**పెంచికల్‌పేట, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
తాగునీటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. పెంచికల్‌పేట మండలం ఎల్లూర్ గ్రామ పంచాయితీలోని కోయచిచ్చాలలో మంగళవారం పర్యటించారు. మూడు చేతిపంపులు చెడిపోవడంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఇంటింటికీ మిషన్ భగీరథ నీటి సరఫరాలో సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత శాఖ అధికారులకు తెలియజేయాలని సూచించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో అల్బర్ట్, ఎస్సై కొమురయ్య, ఆర్‌డబ్ల్యూ ఏఈ ఖదీర్, ఏపీవో సతీశ్, పంచాయతీ కార్యదర్శి చంద్రయ్య తదితరులు ఉన్నారు.

## చిరు ధాన్యాలపై సాగుపై దృష్టి సారించాలి



**తిర్యాణి, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
రైతులు చిరుధాన్యాలపై దృష్టి సారించాలని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా అన్నారు. మండలంలోని మొహింద గుడిపేట గ్రామంలో సోలార్ పంపు సెట్లతో సాగు చేస్తున్న చిరుధాన్యాల పంటను మంగళవారం పరిశీలించారు. అనంతరం రైతులతో సమావేశం నిర్వహించారు. పీవో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో పండించే కూరగాయలను ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేసి రైతులకు ధర గిట్టుబాటు అయ్యేలా చూస్తామన్నారు. మండలంలో త్వరలోనే ఐటీడీఏ ఆధ్వర్యంలో దాల్మిల్ ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో బావి ఏర్పాటు చేయాలని గ్రామస్తులు పీవో దృష్టికి తీసుకెళ్లగా, సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఐటీడీఏ జేఈ బద్రోద్దీన్, గ్రామ పటేల్ భీంరావు, రైతులు భుజంగరావు, జలపతిరావు, పైకు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లు లక్ష్యాలు పూర్తి చేయాలి

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన లక్ష్యాలు పూర్తి చేయాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లాలతో కలిసి జిల్లా పౌరసరఫరాలు, సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ ప్రతినిధులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సన్న, దొడ్డు రకం వడ్లు 56,588 మెట్రిక్ టన్నుల దిగుబడి రావొచ్చన్నారు. అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతుల వద్ద నుంచి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. లక్ష్యాలు పూర్తిచేయని మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుని, మిల్లులు సీజ్ చేస్తామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ, మాయిశ్చర్ ద్రయర్



సదుపాయాలు కల్పించాలని, తేమశాతంపై అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం తరలింపునకు 46 వాహనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పక్క రాష్ట్రం నుంచి ధాన్యం జిల్లాలోకి రాకుండా వెంకట్రావ్ పేట, గూడెం, సిర్పూర్(టి)లో అంతర్రాష్ట్ర చెకోపోస్టులు ఏర్పాటు చేయాలని సూచించారు. నకిలీ విత్తనాల విక్రయం, రవాణా, వినియోగంపై నిఘా ఏర్పాటు చేయాలన్నారు.



## ఉపాధి హామీలో.. అవినీతి నిర్మూలనకే సామాజిక తనిఖీలు

**డీఆర్డీఏ పీడీ కిషన్**

**మందమర్రి, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
గ్రామాల్లో వలసలు నివారించి కూలీలకు స్థానికంగా పని కనిపించాలని లక్ష్యంతో అమలవుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవకతవకలు, అవినీతి నిర్మూలనకే సామాజిక తనిఖీ బృందం తనిఖీలు నిర్వహిస్తుందని జిల్లా డిఆర్డిఏ పిడిఎస్ కిషన్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలోని 10 గ్రామ పంచాయతీల పరిధిలో 1 ఏప్రిల్ 2024 నుండి 31 మార్చి 2025 వరకు మండల వ్యాప్తంగా 215 పనులు చేపట్టగా కూలీలకు 3.34 కోట్ల రూపాయలు చెల్లించారు. వీటిపై గత వారం రోజులుగా సామాజిక తనిఖీ బృందం సభ్యులు గ్రామాల్లో పర్యటించి పనులను పరిశీలించి పూర్తి నివేదికను ప్రజావేదికలో వెల్లడించారు. అయా గ్రామాల్లో చేపట్టిన పనులకు సంబంధించిన కొలతలు తప్పులుగా నమోదయ్యాయని తనిఖీ బృందం సభ్యులు ప్రజావేదిక లో వెల్లడించారు. చేపట్టిన పనులకు సామాజిక తనిఖీ బృందం సభ్యులు నిర్ధారించిన పనులకు వ్యత్యాసం ఉండటం తో పలువురు సిబ్బందిపై పనులకు సంబంధించి అధికారులు జరిమానా విధించారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ పిడి మాట్లాడుతూ... గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని, అంతేకాకుండా పనులకు సంబంధించిన వివరాలను రికార్డులలో నమోదు చేయాలని అధికారులను సిబ్బందిని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం అంబుడ్స్ మెన్ దామెర శివరాం, విజిలెన్స్ అధికారి కిరణ్, ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్, చెన్నూరు క్లస్టర్ ఏపీ డి మాధవి, స్టేట్ రిసోర్స్ పర్సన్ కుమార్, ఏపీవో రజియా సుల్తానా సిబ్బంది పాల్గొన్నారు.

# మాతాశిశు మరణాలు తగ్గించాలి

## డీఎంహెచ్‌ఓ నరేందర్ రాథోడ్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో మాతాశిశు మరణాలు తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్ అన్నారు. డీఎంహెచ్‌వో సమావేశ మందిరంలో మెడికల్ ఆఫీసర్లు, మిడెవల్ హెల్త్ ప్రొవైడర్లకు సంకల్ప్ కార్యక్రమంపై మంగళవారం అవగాహన కల్పించారు. ఇందులో మాతా శిశు మరణాలను తగ్గించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాతృ మరణాలు నివారించేందుకు గర్భం దాల్చిన వెంటనే పీడీ వ్యాక్సిన్ వేయాలని తెలిపారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయాలని సూచించారు. శిశు సంరక్షణలో భాగంగా పుట్టిన గంటలోపు పసికందుకు తల్లిపాలు పట్టించాలని సూచించారు. అలాగే వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి వైసీ శ్రీని వాస్, సంకల్ప్ కార్యక్రమ నోడల్ అధికారి తన్విజై, వైద్యాధికారులు పాల్గొన్నారు.



**ప్రైవేట్ ఆస్పత్రుల తనిఖీ...**
నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులను మంగళవారం తనిఖీ చేశారు. పోలీసు, సఖీ, ఎన్జీవో, రిమ్స్ ప్రతినిధులతో ఏర్పాటైన బృందాలతో ఆస్పత్రుల్లో వసతులు, వైద్యం వివరాలు, లింగనిర్ధారణ, ఫైర్సేఫ్టీ, రిజిస్ట్రేషన్ తదితర వాటిని పరిశీలించారు. నక్షత్ర ఆస్పత్రిలో ఏఎస్సీ చెకప్ చేయడం లేదని తెలుసుకున్న డీఎంహెచ్‌వో ప్రోమ్ సీజ్ చేసి కస్టడీలో పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో రిజిస్టర్ అయిన ఆస్పత్రులు నిబంధనలు పాటించాలని సూచించారు. ఎవరైనా ఉల్లంఘిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోగులు, వారి సహాయకులకు కనిపించేలా ఆస్పత్రిలో ధరల పట్టికలు ప్రదర్శించాలన్నారు. అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, ఫైర్సేఫ్టీ పరికరాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

# పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి



**■ నిర్మల్ జిల్లా నాయకులు, కార్యర్తల విస్తృతస్థాయి సమావేశంలో పీసీసీ అబ్జర్వర్లు చంద్రశేఖర్ గౌడ్, అవేజ్**

**నిర్మల్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యమని పీసీసీ అబ్జర్వర్లు, చంద్రశేఖర్ గౌడ్, అవేజ్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మారుతి ఇన్ ఫంక్షన్ హాల్లో మంగళవారం పార్టీ జిల్లా విస్తతస్థాయి సమావేశం డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి పహల్గాం మృతులకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కష్ట కాలంలో పార్టీ వెన్నంటి ఉన్న నాయకులు, కార్య కర్తలకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణను ఓర్వలేక బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు సోషల్ మీడియా ద్వారా విషప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. మే 4నుంచి 10వరకు బూత్ స్థాయి సమావేశాలు, మే 13 నుంచి 20వరకు మండల స్థా యి సమావేశాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం ముడుసు సత్యనారాయణ అనే పార్టీ కార్యకర్త ఎస్సీ నాయకులను వేదికపైకి పిలవలేదని ఆరోపించారు. దీంతో డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు కలగజేసుకుని వేదికపై ఎస్సీ నాయకులు ఉండగా అనవసర రాద్ధాంతం చేయకూడదని సముదాయించారు. కాంగ్రెస్ క్రమశిక్షణ గల పార్టీ అని, అనవసర ఆరోపణలు చేస్తే చర్యలు తీసుకుంటామని పీసీసీ అబ్జర్వర్లు హెచ్చరించారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వద్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతీ నాయకుడు, కార్యకర్తలు పని చేయాలని, స్థానిక ఎన్నికల్లో పార్టీ సత్తాచాటాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాలాచారి, మాజీ ఎమ్మెల్యేలు విఠల్రెడ్డి, నారాయణ రావు పటేల్, రేఖానాయక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమంద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువుల వాడకంపై
# రైతులు దృష్టి సారించాలి

**జొన్నల కొనుగోలు ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్**



**ఉట్నూర్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం ఉట్నూర్ మండలంలోని శ్యాంపూర్ గ్రామంలోని దాల్ మిల్ వద్ద మార్క్ పెడ్, ప్రజా మిత్ర, రైతు మ్యాక్ పెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రంతో పాటు మట్టి పరీక్ష యంత్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులు సేంద్రియ ఎరువుల వాడకంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. రసాయనాల వాడకం వల్ల భూసారం తగ్గి భూమికి తీరని నష్టం జరుగుతుందని అన్నారు. రైతులు తాము పం డించిన పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మకాలు చేపట్టాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీను వాడి సాగు చేయాలని అన్నారు. ఆర్గానిక్ పంటలను పండించాలని సూచించారు. మట్టి పరీక్షా యంత్రం రైతులకు అందుబాటులో వచ్చిందని, ప్రతి ఒక్క రైతు ఈ యంత్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ , వైస్ చైర్మన్, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలం కదిలింది.. తాగునీరు అందింది

**■ నీటి సమస్య పరిష్కారానికి చర్యలు**
**■ తాగునీటి సమస్య ఉన్న గ్రామాలను సందర్శించి సమస్యను పరిష్కరించండి...**
**■ అధికారులను ఆదేశించిన కలెక్టర్ అభిలాష అభినవ్**






**కుభీర్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

కొద్ది నెలలుగా తాగునీటి కోసం ఇక్కట్లు పడిన కుభీర్ మండలంలోని పలు గ్రామాల ప్రజలు రోడ్డెక్కారు.. అధికారుల్లో కదిలిక లేకపోవడంతో గ్రామ సచివాలయాన్ని ముట్టడించారు. ధర్నా చేశారు.. తమకు తాగునీరు ఇవ్వాలని నిరసనలు, ఆందోళనలు, రోడ్డుపై బైఠాయింపులు చేపట్టారు.. దీనిపై 'ప్రభాత సమాచారం'లో ప్రచురితమైన కథకానికి ఎట్టకేలకు స్పందించిన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాగునీటి సరఫరాకు చర్యలు ప్రారంభించారు. కుభీర్ మండలంలోని ఆయా గ్రామాల్లో నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభివన్ పంచాయతీ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలో భూ భారతిపై నిర్వహించిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అల్దా, జుమ్దా, అల్లా తాండ గ్రామస్తులు కలెక్టర్‌కు తాగునీటి సమస్యను వివరించారు. నీటి సమస్య ఉందని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుభీర్ మండలంలోని పలు గ్రామాల్లో తాగునీటి సమస్యపై 'ప్రభాత సమాచారం' దినపత్రిలో 'ప్రత్యేక పట్టింపేదీ' శీర్షికన ప్రచురితమైన కథనాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులతో మాట్లాడారు. వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించాలని, సమస్యను పరిష్కరించి నివేదిక అందజేయాలని ఎంపీడీవో నవనీత్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు రాజన్న, రాజేశ్వర్‌ను ఆదేశించారు. అదే విధంగా రెండు రోజుల్లో కుభీర్ మండలానికి సంబంధించిన అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమస్య పునారవృతం కాకుండా చర్యలు తీసుకుంటామని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో నవనీత్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు నీటి సమస్య గ్రామాలకు వెళ్లి తాగునీటి సమస్యను పరిష్కరించారు.





విలేకరులు
కావలెను
ప్రభాత
సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# హ్యాండ్ బాల్ పోటీలు ప్రారంభం

**మందమర్రి, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

మందమర్రి లోని సింగరేణి పాఠశాల మైదానంలో 54 1వ రాష్ట్ర స్థాయి మహిళా హ్యాండ్ బాల్ పోటీలు సింగరేణి సౌజన్యంతో అట్టహాసంగా మంగళవారం ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాలు ఈ పోటీలో పాల్గొనాయి ముఖ్య అతిథిలుగా ఉమ్మడి జిల్లా స్థాయి హ్యాండ్బాల్ చైర్మన్ సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు గోనె శ్యాం సుందర్ రావు, జిఎం జి.దేవేందర్ పాల్గొన్నారు. ముందుగా క్రీడాకారుల వందనం స్వీకరించి జిఎం దేవేందర్ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టి జిఎం విజయ్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ శ్యాం సుందర్, పవన్ కుమార్, కమిటీ మెంబర్ సమ్మయ్య, రఘునాథ రెడ్డి, రమేష్, రమేష్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.



## రేషన్ బియ్యాన్ని విక్రయించిన
# లబ్ధిదారులకు షాక్

**■ 1.91క్వింటాళ్ల సన్న బియ్యం విక్రయం**
**■ బియ్యం విక్రయించిన 11మంది తెల్లరేషన్ కార్డులు రద్దు**
**■ కొనుగోలు చేసిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు**

**తాండూర్, ఏప్రిల్ 29 (ప్రభాత సమాచారం)**

సన్న బియ్యాని అక్రమంగా వికయించిన తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు రెవెన్యూ అధికారులు షాక్ ఇచ్చారు. మండలంలోని అచలాపూర్ గ్రామానికి చెందిన 11 మంది తెల్ల రేషన్ కార్డులను రద్దు చేసినట్లు తాండూర్ తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ పఠాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అచలాపూర్ గ్రామానికి చెందిన కుంకుమొట్టి మహేష్ కు రూ.16 కిలో చొప్పున మొత్తం 1.91 క్వింటాళ్ల సన్నబియ్యాన్ని లబ్ధిదారులు విక్రయించారు. దాదాపు వారం రోజుల క్రితం కుంకుముట్టి మహేష్ ఇంట్లో తనిఖీ చేయగా లబ్ధిదారుల నుంచి కొనుగోలు చేసిన 1.91 (ఒక క్వింటాల్ 91 కిలోలు) క్వింటాళ్ల సన్నబియ్యాని స్వాధీనం చేసుకున్నట్లు తహసిల్దార్ పేర్కొన్నారు. కలెక్టర్, పౌరసరఫరా శాఖ అధికారి ఆదేశాల మేరకు సన్న బియ్యం విక్రయించిన 11 మంది లబ్ధిదారుల రేషన్ కార్డులను రద్దు చేశామన్నారు. సన్న బియ్యాన్ని కొనుగోలు చేసిన మహేష్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తాండూర్ ఎస్సైకి ఫిర్యాదు చేసినట్టు తహసిల్దార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియాన్ని లబ్ధిదారులు విక్రయించిన, ఎవరైనా కొనుగోలు చేసిన చర్యలు తప్పవని తహసిల్దార్ ప్రకటనలో హెచ్చరించారు.